ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి పుటలోనూ కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా ఏసీ వార్తలతో వెలువడుతున్నది. తప్పక చదవండి!

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

ఈరోజు ..
విజయవాడ
సోమవారం
14—7—1980
ANDHRAPATRIKA
Regd H/V.I No.49

సంపుటం 67
సంచిక : 104
పుటలు : 6
వెల : 35 పైసలు

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

52/620

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఢిల్లీకి రమ్మని పిలుపు వచ్చినట్టు వదంతులకు చెన్నారెడ్డి ఖండన

హైదరాబాదు, జూలై 13 రాష్ట్రంలో ప్రస్తుతం రాజకీయ సంక్షోభం పై చర్చకు రావడానికి రావలసిందిగా చెన్నారెడ్డికి కాంగ్రెస్ [ఐ] అధిష్ఠాన వర్గం సూచించినట్లు ఢిల్లీ నుంచి వార్తలు వచ్చినప్పటికీ, పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదని ముఖ్యమంత్రి డాక్టర్ ఎం చెన్నారెడ్డి నేడు చెప్పారు

మీకు ఏమైనా ఆహ్వానం అందిందా? అని విలేకరులు అడగగా, ఎమ్మెల్యేలు ఎక్కడి నుంచో ఎలాంటి సందేశాలు గత ఒ్రిదో రోజులుగా వస్తూనే వున్నాయి పార్టీ, ప్రభుత్వం కలసి సాగుతుంది అని ముఖ్యమంత్రి అన్నారు

అయితే ముఖ్యమంత్రి కాంగ్రెస్ [ఐ] అధిష్ఠాన వర్గం ఆహ్వానం పంపినట్లువచ్చిన వార్తలు, దరిమిలా, సంక్షోభం సత్వర పరిష్కారం కాగలదన్న ఆశలు అసమ్మతి వర్గాలలో చిగురించాయి .

ఇది ఇలా వుండగా ఇద్దరు అసమ్మతి వర్గ మంత్రులు శ్రీ భవనం వెంకట్రామ రెడ్డి, శ్రీ ఎన్ అమర్‌నాథరెడ్డి, రాష్ట్ర శాసనసభ సభాపతి శ్రీ డి. కొండయ్య చౌదరి నేడు ఢిల్లీనుంచి తిరిగివచ్చారు

ఢిల్లీలో ప్రధానమంత్రి శ్రీమతిఇందిరా గాంధిని కలుసుకున్న శ్రీ వెంకట్రామారెడ్డి ఈ సమస్య పై తమ నిర్ణయం త్వరలోనే తెలియ గలదని చెప్పారు

ఇప్పుడు శ్రీమతి గాంధి ఉభయ పక్షాల వాదాలను విని పరిస్థితిని పూర్తిగా అవగాహించి చేయవలసినదంతా చేస్తున్నారు తమ తగిన నిర్ణయం తీసుకుంటారు తమ నిర్ణయానికి పార్టీ సభ్యులందరూ కట్టుబడి వుంటాము అని ఆయన అన్నారు

విలేకరుల ప్రశ్నలకు శ్రీ రెడ్డి సమాధానమిస్తూ, ప్రధానమంత్రి ఒక నిర్ణయానికి వచ్చినట్లు తాను అనుకోక పోయినా ఆమె అన్ని విషయాలు జాగ్రత్తగా పరిశీలించిన సమయం వచ్చినదని, పంచి, చెంచులు రెండూ అమెకు తెలుసునని అన్నారు

రాజీ అవకాశాలు మీరు త్రోసిపుచ్చుతున్నారా? అని ప్రశ్నించగా, రాజీ గాని, నాయకత్వం మార్పు గాని ఏ విషయాన్ని లాగా త్రోసి పుచ్చటంలేదని ఆయనలన్నారు

కృష్ణానదికి వరద తాకిడి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, జూలై 13 కృష్ణానదికి వరదవచ్చే సూచనలు ఉన్నాయి ఇక్కడి బ్యారేజివద్ద నీటిమట్టం 12 అడుగులు ఉంది. మట్టర్కు క్లియర్ అయ్యాక కూడా ఇదేమట్టం కొనసాగే స్థితిలో వరదను అంచనా వేసి తొలి హెచ్చరికలు వెలువడవలసి ఉంటుంది ప్రస్తుతం 2 60 లక్షలు క్యూసెక్కుల నీరు విడుదల అవుతున్నదని, ఇది ఈ సాయంత్రానికి ఇంకా పెరిగే సూచనలు ఉన్నాయని అధికార్లు భావిస్తున్నారు

రాత్రి 8 గంటలకు ఇక్కడ నీటి మట్టం 11 6 అడుగులు ఉంది. కెగ్ నుంచి 5 3 లక్షల క్యూసెక్కులు విడుదల అవుతూండగా, ఇక్కడి బ్యారేజీ నుండి 3 5 లక్షల క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు నీటి మట్టం తగ్గే సూచనలు ఉన్నట్లు ఈ రాత్రి అధికార్లు తెలియజేశారు

వాజపేయీ సూచన

అస్సాంపై బేషరతుగా సంప్రతింపులు తిరిగి వెంటనే ఆరంభించాలి

గౌహతి, జూలై 13 : అస్సాంలో విదేశీయుల సమస్యపై, ఎటువంటి షరతులు ముందుగా విధించకుండా అస్సాం ఉద్యమ నాయకులకు, ప్రభుత్వానికీ మధ్య తక్షణం సంధానలను పునరారంభం చేయబడాలి, అని భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ అటల్ బిహారీ యు వాజపేయీ ఈ వేళ సూచించారు

ఉద్యమం క్లిష్ట దశకు చేరుకొన్నది సంప్రతింపుల ద్వారా ఒక పరిష్కారం కుదుర్చుకొనటలో విఫలం అయ్యేట్లయితే, చాలా విపత్కర పరిణామాలు ఏర్పడతాయి అని శ్రీ వాజపేయీ ఇక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో పేర్కొన్నారు

శ్రీ వాజపేయీ సువ్వురు ఎంపీల బి జె పి పార్లమెంటరీ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్నారు ఇక్కడ విభిన్న వర్గాల ప్రజలతో తగు ప్రతినిధి వర్గం యీ సమస్య గురించి చర్చలు జరుపుగా, ఉద్యమ నాయకులకు, ప్రభుత్వానికీ మధ్య ఎరస్పర విశ్వాసం ఉండే పరిస్థితి పునరుద్ధరణ ప్రప్రథమ ఆవశ్యకత అనే అభిప్రాయం తమకి కలిగినది అని శ్రీ వాజపేయీ తెలిపారు

సంప్రతింపులు పునరారంభిస్తే జరుగుటకు, గాంధి శాంతినిధి సంస్థ వారు రూపొందించిన ప్రతిపాదనలు ప్రాతిపదిక కాగలవని బి జె పి. ప్రతినిధి వర్గం అభిప్రాయపడుతున్నది అన్నారు

తాము అస్సాంకు బయలుదేరే ముందు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో సమావేశం అయ్యామనీ, గాంధిశాంతి నిధి సంస్థ ప్రతిపాదనల ఆధారంగా సంప్రతింపులు జరపటానికి తాము సంసిద్ధంగా ఉన్నట్లు ఆమె తమకు తెలియజేశారని శ్రీ వాజపేయీ పేర్కొన్నారు

మణిపూర్ ముఖ్య మంత్రి ద్వారా తమకు తెలియజేయబడిన హామీలు ప్రభుత్వం అమలు చేసేయెడల తాము సంప్రతింపులు తిరిగి జరపటానికి కాగలమని ఉద్యమ నాయకులు తమకు హామీ యిచ్చారని ఆయన పేర్కొన్నారు ఈ హామీలు నిర్బంధితులైన నాయకుల విడుదల చేయటానికీ, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులపై కక్ష సాధింపు పద్ధతి ఉపసంహరణకు సంబంధించినవి

ఈ సమస్య గురించి "సానుభూతియుతం అయిన, నిర్మాణాత్మక వైఖరిని" వహించవలసిన కర్తవ్యం ప్రభుత్వానికి వుందనీ, ప్రస్తుత ప్రతిష్టంభనను అంతం చేసి, ప్రభుత్వాన్ని, ఉద్యమం నాయకులనీ సంప్రతింపులకు దగ్గరగా చేర్చేందుకు చొరవ తీసుకోవాలికి పార్లమెంటులో కొన్ని ప్రతిపక్ష పార్టీలు కూడా సంసిద్ధం అయివున్నాయనీ, ఆయన విచారించారు

అస్సాంలోని విదేశీయుల సమస్య జాతీయ సమస్య దానిని ఒక విస్తృతమైన జాతీయ దృక్పథంతో పరిష్కరించవలసి వున్నది అని శ్రీ వాజపేయీ స్పష్టీకరించి, ఎన్నికల ప్రాధాన్యం ఇచ్చే పరిష్కారం గానీ, 'అధిక సంఖ్య వోట్లను' పరిరక్షించి ఇంకా పెంపొందించే వాంఛతో కూడిన పరిష్కారం గానీ, సహేతుకమైన పరిష్కారానికి తోడ్పడజాలవు అని ఆయన అన్నారు.

ఉద్యమాన్ని చీలదీయుటకు గానీ, ఒక వర్గం ప్రజలకు హానికరం అనటానికి గానీ, ఒక వర్గం ప్రజలకు మరొక వర్గ ప్రజలకూ మధ్య విభేదాలు తగాదాలు ప్రోత్సహించవలదని అస్సాంలో ఇం కాం. నాయకులకు శ్రీ వాజపేయీ విజ్ఞప్తి చేశారు

ఇం కాం. ఆశీస్సులతో అల్ప సంఖ్యాకుల ఎంపం ప్రారంభించిన వోట్ ఆందోళన ఇటీకీ మత సంఘర్షణలకు దారితీయటం జరిగిందని, శ్రీ వాజపేయీ అభిప్రాయపడ్డారు

అస్సాంలో ఉంటున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని స్వార్థ ప్రయోజనానికి దాన్ని ఉపయోగించుకోవాలనే వాంఛను విడిచిపెట్టవలసిందిగా, శ్రీ వాజపేయీ ఇం కాం సహా అన్ని రాజకీయ పార్టీలకు ఆయన విజ్ఞప్తి చేశారు ఉద్యమాన్ని పూర్తిగా ఆపివేసే ఎట్టి ప్రయత్నాన్నీ చేయవద్దని ఆయన ప్రభుత్వానికి హెచ్చరిక కూడా చేశారు

—ంం—

బోట్సువానా అధ్యక్షుని మృతి

గ్యాబోరోన్, జూలై 13 : బోట్సువానా అధ్యక్షుడు సర్ సెరెట్సే ఖామా నేడిక్కడ మరణించారని అధ్యక్ష కార్యాలయం ప్రకటించింది. వీరి వయస్సు 59 సంవత్సరాలు

శ్రీ ఖామా లండన్‌లో ఎడ్ వరీ చేయించుకుని ఈనెలారంభంలో స్వదేశానికి తిరిగి వచ్చారు

నయం చేయడానికి వీలుకాని క్యాన్సర్ వ్యాధి వున్నదని లండన్‌లో వైద్య నిపుణులు చెప్పారు

అధ్యక్షుడు వదనికి కొత్తవ్యక్తిని ఎన్నుకోవలసిన ఉపాధ్యక్షుడు వైట్‌హెడ్ మాసిలే అధ్యక్షుడు వదనే బాధ్యతలు నిర్వహిస్తారు.

కృష్ణా రాజకీయ పరిస్థితి పై ప్రధానమంత్రితో పి. వి చర్చ

న్యూఢిల్లీ, జూలై 13. రాష్ట్ర ఆంధ్ర కత్వం సమస్యపై కేంద్ర నాయకులతో చర్చించేందుకు ఢిల్లీకి రావలసిందని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టరు ఎం. చెన్నారెడ్డికి కాంగ్రెసు [ఐ] అధిష్ఠానవర్గం సూచించినట్లు తెలియింది

విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ పి వి నరసింహారావు ఈ ఉదయం ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధితో సమావేశం జరిపారు రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన రాజకీయ పరిస్థితి ఆయన ప్రధాన మంత్రికి వివరించినట్లు తెలియవచ్చింది

రాష్ట్ర శాసన సభ సభాపతి శ్రీ దిరి కొండయ్య చౌదరి, ఉపసభాపతి శ్రీ పి. ప్రభాకరరెడ్డి నిన్న ప్రధానమంత్రిని కలుసుకుని తమ రాజీనామా పత్రాలను అందజేసినట్లు ఇటీవలే సమాచారం అందింది అయితే తాము రాజీనామా సమర్పించినట్లు వెలువడిన వార్త యదార్థంకాదని శ్రీ కొండయ్య చౌదరి అన్నట్లు వార్తా సంస్థ భగోట్టా

ఆంధ్రప్రదేశ్ నాయకత్వం సమస్యపై ప్రత్యేకంగా చర్చ జరిపేందుకు కాంగ్రెసు [ఐ] పార్లమెంటరీ బోర్డు సమావేశం ఏర్పాటు కాకపోయినప్పటికీ బోర్డు సభ్యులు ఎవరెవరో ఈ విషయంపై ఇష్టాగోష్ఠి నర్పలు జరిపారు

అసమ్మతి వర్గీయులు ఢిల్లీలో ఒరుపు లున్న ప్రభుత్వాలకుగాని, సభాపతి, ఉపసభాపతి దారినామా చేసినట్లు మొదలిన వార్త అక్కరగాని, రాష్ట్ర రాజధానిలో ముఖ్యమంత్రి మద్దతుదారులు ప్రదర్శించారు ఇచ్చటంలేదు.

ప్రధాన మంత్రి ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిని బాగా ఆకళింపు చేసుకున్నారని, ' డాక్టరు చెన్నారెడ్డిని సంప్రదించకుండా ఆమె ఎలాంటి నిర్ణయం చేయబోరని వీరు విశ్వసిస్తున్నారు

నేడే రాష్ట్రపతి హైదరాబాదు రాక

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, జూలై 13. రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి సోమవారం ఉదయం 10 35 గంటలకు ఢిల్లీ నుండి ఇక్కడకు వస్తున్నారు ఈ నెల 31 వ తేదీ వరకు రాష్ట్రపతి ఇక్కడ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో వుకాం చేస్తారు

కళాదర్శనం

"బస్సులో ఎవడో నీ పర్సు కొట్టేసాడా? ఇకనుంచైనా జాగ్రత్తగా వుండు అది నేను చెప్పగలిగింది!"

మద్దతుదార్లకు ముఖ్యమంత్రి హితవు

హైదరాబాద్, జూలై 13 . స్వర్గీయ శ్రీ సంజయ్‌గాంధికి శ్రద్ధాంజలి ఘటించడానికి ప్రధానికి స్వయంగా తమ సానుభూతి సంతాపాలను తెలియజేయడానికి ఢిల్లీ వెళ్లిన శాసన సభ్యులు రైలులో నేడు హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు రైలు స్టేషన్ నుండి సరాసరి వారు ముఖ్యమంత్రి డాక్టర్ ఎం చెన్నారెడ్డి నివాసానికి వెళ్లి ఆయనకు కలుసుకున్నారు.

ప్రధానిని కలుసుకునే ముందు తాము శ్రీ సంజయ్‌గాంధి సమాధి సందర్శించి పుష్పగుచ్ఛాలు ఉంచామని ముఖ్యమంత్రికి వారు తెలిపారు దుఃఖ సమయంలో ప్రధానికి తమ సానుభూతి అందచేయడం ఉన్నట్లు వారు తెలియజేశారు శ్రీ సంజయ్ చిత్రంతల మొమెంటోను ప్రధానికి వారు సమర్పించారు అమె దానిని స్వీకరించి ధన్యవాదాలు తెలిపారు.

సలహాన్నో, భయాన్నో తనకు మద్దతు సంపాదించడానికి ఢిల్లీలో ఆహ్వానించిన వర్గం వారు సాగిస్తున్న కార్యకలాపాలను శాసన సభ్యులు ముఖ్యమంత్రి దృష్టికి తెగ ఆయన వారిని ఎగ్రహంతో వ్యవహరించాలని కోరినట్లు, ఎవరెంత కవ్వించినా రెచ్చిపోకుండా ఉండాలని ఉద్బోధించినట్లు తెలుస్తున్నది

మన నాయకురాలు శ్రీమతి గాంధి కార్యక్రమాలు,విధానాలకుమంకుబడిఉన్నామని అగిలిచారాని ఇంటిపెట్టుకుని ఉండడానికి ఏ మార్గాన్ని పడితే ఆ మార్గాన్ని అనుసరించవలసిన అవసరం మనకు లేదు కష్ట సమయంలో మన నాయకురాలికి మనం అండగా నిలబడ్డాము. ఇప్పుడు కూడా అదే పని చేస్తున్నాము ఎందుకంటే రాష్ట్ర ప్రయోజనాలు పుష్ప్ సౌదరస్యం, ఎమ్మెల్యేలు నెలకొన్న వాతావరణాన్ని పుష్టిచ్చడం తమ ధ్యేయంగా ఉండాలి అని ముఖ్యమంత్రి చెప్పారు

వర్షా ప్రతిబంధ దెబ్బ తీసి రాష్ట్ర శ్రేయస్సుకు హాని కలిగించే ఏ పని తొందరపడి చేయవద్దని ముఖ్యమంత్రి శాసన సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి కార్యక్రమాలు బలహీన వర్గాల అభ్యున్నతికి సంబంధించిన కార్యక్రమాలు అమలు జరపడానికి తాము చురుకుగా కృషి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు

గోదావరి నదీజలాల వివాదం పై ట్రిబ్యునల్ తన తీర్పు ప్రకటించడంతో పోలవరం ప్రాజెక్టు నంకుస్థాపన జరపడానికి ప్రధానిని, శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ కార్య పథకానికి శంకుస్థాపన జరపడానికి రాష్ట్రపతిని తాము ఆహ్వానించినట్లు కూడా ఆయన తెలిపారు

అభివృద్ధికి చెందిన శాస్త్రీయమైన కార్యక్రమాలతో మన రాష్ట్రవికాసం తాలూకు ఆశాతీతాలను పరుచుకుంటున్నాము ఈ కార్యక్రమాలు సంపన్నమైన కొత్త శకాన్ని ప్రవేశ పెడతాయి ఈ కృషిలకు మన రాష్ట్ర అభివృద్ధికి అడ్డు తగలనివ్వం, అభివృద్ధి కుంటు పడనివ్వం" అని ఆయన చెప్పారు

అధికార వర్గం సీనియర్ నాయకులతో సమావేశమైన కొందరు శాసన సభ్యులు వారితో తాము జరిపిన చర్చల గురించి ముఖ్యమంత్రికి తెలియజేశారు అసమ్మతి వర్గం వారి విన్నాగాలు ఆదిస్తేనే వారి సమస్యలు పరిష్కారమవుతాయి అనుకోవడానికి తప్పదు తమ్మంత కలిగించడం లేదని ముఖ్యమంత్రికి చెప్పినట్లు తెలుస్తున్నది దేశంలో ఘోరమైన పరిస్థితి సంభవించ

వ్యవసాయ కార్మికుల వ్యవస్థీకరణ ఆవశ్యకత

— శ్రీ అంజయ్య రాచన

న్యూఢిల్లీ, జూలై 13 వ్యవసాయకార్మికుల సంఘాలను ఏర్పాటు చేసుకోవటం అవశ్యకమని, కేంద్ర కార్మిక మంత్రి శ్రీ టి అంజయ్య నొక్కి చెప్పారు అటువంటి సంస్థల నిర్మాణ బాధ్యతను వ్యవసాయ సంస్థలూ, కార్మిక సంస్థలూ వహించవలసి వుంటుందని కూడా శ్రీ అంజయ్య పేర్కొన్నారు

జాతీయ లేబర్ సంస్థ సేవలను తదితర సంస్థల సేవలను వినియోగించుకోవటానికి పథకం చేయటం లో ప్రయత్నం ఎలాగ పడగలదని ఆయన పేర్కొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులను ఉద్యమ నాయకులను ఉద్దేశించి నేడు యీ శిక్షణ ముగింపు ఉపన్యాసం ఇస్తూ శ్రీ అంజయ్య జాతీయ కార్మిక శిక్షణసంస్థను అర్థికంగానూ, ఇతరత్రా కూడా పటిష్ఠంగా ఎదిగేటట్టు చేయటం జరుగుతుందని హామీ ఇచ్చారు కార్మిక సంఘాలలో నాయకత్వాన్ని పనుకూర్చుటకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించేందుకు యీ సంస్థలను పటిష్ఠం చేయటం జరుగుతుంది

గ్రామీణ ప్రాంతాలలో వ్యవస్థీకరణ లేకపోవటమే గ్రామీణ కార్మికులను అన్యాయం జరగటానికి ఒక ముఖ్యమైన కారణం అని ఆయన అన్నారు.

జరిగిన పరిణామం ప్రధాని అస్సాం వంటి తీవ్రమైన సమస్యలతో తీరికి లేకుండా వున్న సమయంలో అసమ్మతి వర్గానికి చెందిన కొందరు ప్రస్తుత కార్యకలాపాలను లభిస్తారు వర్గానికి ఏ మాత్రం ఎంతోపాన్ని కలిగించడం లేదని తమకు సూచించబడినట్లు శాసన సభ్యులు చెప్పారు

శాసన సభ్యులు తమకు ప్రధానిఇచ్చిన మద్దతు గట్టి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు అసమ్మతి వర్గం వారి ఎట్టి ఎటువంటి ద్వేషాన్ని పెంచకుండా సహనంతో వ్యవహరించాలని కోరారు

"బలహీన వర్గాలకు ఉద్దేశించిఎటువంటి కార్యక్రమాన్ని మనం అనులు ఎవ్వరూ పుంది ఈ కార్యక్రమం అమలుకు అందరి మద్దతు కు, సహకారాన్ని ఎంతగా కోరుతున్నది మనం అంతా ఈ కార్యక్రమానికి కట్టుబడి వున్న ఒకే ఎర్జీకి చెందిన వారం ఈ లంతరంగిక విషయాలు తీవ్ర రూపాన్ని దాల్చి మన కార్యక్రమానికి అడ్డు తగిలి స్థితికి రానివ్వకూడదని ముఖ్యమంత్రి వారికి చెప్పారు

హితం చెప్పబోయిన వ్యక్తికి కత్తిపోటు

నందిగామ, జూలై 13 దేవిరెడ్డి లక్ష్మమ్మ అను ఆమె తన ఇల్లు నారాయణ అనే అతనికి అద్దెకు యిచ్చింది. నారాయణ ఉండే భాగానికి తాగిన వారు ఎన్నో సార్లు కారణంతో తమ ఇల్లు ఖాళీ చేయమని నారాయణను లక్ష్మమ్మ కోరింది ఆ సమయంలో తాగి వచ్చిన శాంతంటే ఏడు కొండలు నన్ను దూషిస్తావా అని లక్ష్మమ్మను కత్తితో పొడుచేస్తానన్నాడు ఆ సమయంలో ఆ మాటలు విన్న దారిన పోయే పెద్ద మనుషులు వారి మాటాడుకున్నారు అతనికి చెప్పారు వీరు ఎంత నాకు చెప్పడానికిని హితం చెప్పబోతే ఎగిసిన చెరువుల కోటిరెడ్డి అనే అతనిని ఏ ఒక్కొంచు కత్తితో పొడిచాడు అక్కడి వారు ఏడు కొండలను పట్టుకొన్నారు పోలీసు ఎస్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరెడ్డి తన సిబ్బందితో వెళ్లి ఏడు

(మిగతా 8 వ కాలంలో)

పదవిలో వుండే నైతికహక్కు ప్రధాని కోల్పోయారు

—రాజ్‌నారాయణ్ విమర్శ

గోరఖ్‌పూర్, జూలై 13 . ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అస్సాం సమస్యకు పరిష్కారం అయినా చేయాలి, లేదా గౌరవంగా వైదొలగి అయినా పోవాలి అని, జనతా [ఎస్] అధ్యక్షులు శ్రీ రాజనారాయన్, నేడు పేర్కొన్నారు

విలేకర్లతో మాట్లాడుతూ శ్రీ రాజనారాయన్, శ్రీమతి గాంధి "న్యాయ చట్ట రహితమైన పరిపాలన నిర్వహణను" సాగిస్తున్నారని లీలగా విమర్శించారు. 'ఎవరికో ఉండటానికి అమె నైతిక సంబంధమైన హక్కునూ, రాజకీయ సంబంధమైన హక్కునూ కూడా పూర్తిగా కోల్పోయారు' అని ఆయన పేర్కొన్నారు

బాగ్‌పట్ సంఘటన గురించి చెబుతూ అక్కడ పోలీసు ఆఫీసర్‌లను తక్షణం సస్పెండ్ చేసి అరెస్ట్‌చేసి, వారిపై హత్య, మానవహక్కుల బందిపోటు నేరారోపణలతో కేసులను నమోదు చేయాలనీ ఆ సంఘటనలో బాధితులైన ప్రతి ఒక్కరికీ ఒక లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలనీ, శ్రీ రాజనారాయన్ గట్టిగా కోరారు అక్కడి దారుణమైన పాశవికమైన వధ్యతీవ్ర హత్య జరిగింది అని ఆయన పేర్కొన్నారు

తాము ప్రధానికి ఒక లేఖలో తమ కోరికలను నెరవేర్చుటకుఒక వారంరోజులు గడువివ్వమనీ, ఆలోగా ఏమీ కాని పక్షంలో ఆ కోరికలను ప్రస్తావించేందుకు తాము ఒక "తీవ్రమైన చర్య"కు ఉపక్రమించగలమని శ్రీ రాజనారాయన్ పేర్కొన్నారు

అయితే ఆ తీవ్రమైన చర్య ఏమిటో చెప్పటానికి ఆయన నిరాకరించారు.

ఇలోగా, బాగ్‌పట్ ఉదంతం గురించి సామూహిక ప్రదర్శన జరుపుటకు రేపు "ఢిల్లీ చలో" కార్యక్రమానికి పిలుపునిచ్చామని కూడా శ్రీ రాజనారాయన్ పేర్కొన్నారు

—ంం—

లెక్చరర్ విషాదాంతం

కొత్తగూడెం, జూలై 13 : లెక్చరర్ శ్రీనివాస్ మధుసూదన్ రావు తమ అమె ఇంటిలో నిన్న కనుగొనబడింది

స్థానిక సంగరేణి కాలేజ్ స్త్రీల కళాశాలలో ఆమె లెక్చరర్‌గా పని చేస్తున్నారు

ఇంటి తలుపులు మూసివేసి తరువాత ఒంటిపై కిరోసిన్ పోసుకొని, నిప్పంటించుకుని ఆమె ఆత్మహత్య చేసుకొని వుండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు ఆమె ప్రాణానికి గాయపడినట్టు వీటిలో 'ఏమ దాడులు లేవే కారణం' వుంది

రెండువారాల క్రితమే మధురాజా వివాహమైంది

(6 వ కాలం తరువాయి)

కొందరిని అరెస్ట్ చేసి కత్తి స్వాధీనపరచుకొన్నారు. కోటిరెడ్డిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడకు లాభం లేదని చెప్పడంతో, గుంటూరు జనరల్ ఆసుపత్రిలో చేర్చారు. అతని పరిస్థితి అందోళనకరంగా ఉంది. వీరిద్దరికీ రోగిత దగ్గరి సంబంధాలు ఉన్నట్టు తెలుస్తున్నది [ప్రా

హైదరాబాదులో పోలీసు కమ్యూనికేషన్ వ్యవస్థ ఆధునికీకరణ కార్యక్రమం

హైదరాబాద్, జూలై 13 హైదరాబాద్ నగరంలో పోలీసు శాఖలో కమ్యూనికేషన్ వ్యవస్థను ఆధునికరించే కార్యక్రమం అమలులో పెట్టి పోలీసు కంట్రోలు రూమ్‌లో మ్యాన్ పవర్ వ్యవస్థను పటిష్ఠం చేయడం, ప్రస్తుత రేడియో పూర్ అందుకోవడం వల్ల ఎదురవుతున్న సమస్యలను అధిగమించడం కోసం రవాణాకు రైళ్లలో ప్రాధాన్యం యివ్వడాలు వారు చెప్పారు.

నగర పోలీసు కంట్రోల్ రూమ్‌ను ఇప్పుడున్న శాంతి, భద్రతల ఛార్జ్‌తో పాటు ట్రాఫిక్ ఛార్జ్ కూడా ఏర్పాటు చేయబడుతుంది సమాచార ప్రసార సౌకర్యాలు కూడా ఉంటుంది

నగరవ్యాప్తంగా ఉండే కమ్యూనికేషన్ వ్యవస్థద్వారా పోలీసు కంట్రోలు రూమ్ నుంచి అధికారులు రిపోర్టులు ప్రసారమవుతాయి ప్రసారాలు తగ్గి 15 నిమిషాల్లో పూర్తి అవుతుంది రేడియో సిగ్నల్స్ నగరమంతా శాఖ పెట్టేస్థితి కలుగుతుంది నగరంలోని అన్ని పోలీసు స్టేషన్లకు ఆదేశాలు రేడియో ద్వారానే అందుతాయి

పోలీసు కానిస్టేబిల్స్‌కు వైర్‌లెస్ సెట్లు ఎక్కువ దీనివల్ల వారుపుగ్గచోటు నుంచే కంట్రోల్ రూమ్‌తో సంబంధాలు కలిగి వుండవచ్చు

ట్రాఫిక్ విభాగంలోని ఎస్ ఐ లకు, ఇన్‌స్పెక్టర్లకు అత్యావసరమైన వైర్‌లెస్ సెట్లు ఇస్తారు త్వరలోనే పదిసెట్లు వీరి వద్ద వున్నాయి వచ్చేనెలలో మరో 18 సెట్లు అందజేస్తారు

ట 50 వేల ఖర్చుతో రెండు వీడియో కెమెరాలు నగరంలోని ఇరవై ఆరు ప్రదేశాలు కొనుగోలు చేయబడ్డాయి

రాష్ట్రంలో కొత్తగా 29 నూలు మిల్లుల స్థాపనకు లైసెన్సులు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, జూలై 13 ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఇరవయ్యతొమ్మిది నూలు మిల్లుల స్థాపనకు జులై ఇరవయ్యవ లైసెన్సులు మంజూరు చేశారు. ఇవి ప్రస్తుతం ఎండించే ప్రదేశాల్లో ఏర్పాటవుతాయి వీటిలో రెండు మిల్లులు సహకారరంగములో స్థాపించబడతాయి.

రాష్ట్ర చేనేత మగ్గాల డైరెక్టరు శ్రీ బి వి రెడ్డి నేటి ఉదయం ఇక్కడ విలేకరి ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. ఒక్కొక్క నూలు మిల్లు స్థాపనకు దాదాపు అయిదు కోట్ల రూపాయలు ఖర్చవుతుందని, ఎనిమిది నెలల నుండి నెల్యూయిందికి ఉపరి ఆధి సమ్మతిని శ్రీ రెడ్డి తెలిపారు. ఆ కొత్త మిల్లులోను ఇరవయి ఆయిదు వేల కదురుల్ని ఏర్పాటు చేస్తారు. ఈ మిల్లుల నిర్మాణం పూర్తయ్యాక రాష్ట్రంలో నూలు అవసరాలు దీర్చాయి అయిదు వేల శాతం మేరకు తీరగలదని అయన అన్నారు.

1980—81 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం చేసిన తగ్గింపుతో పాటే ఇరవయి మిగిలిన లక్షల రూపాయల కేటాయింపుండింది, రాష్ట్ర ప్రభుత్వం అంతకు సమాన మొత్తాన్ని సమకూర్చి చేయనూ శ్రీ రెడ్డి తెలిపారు. ఇవి గాక కంట్రోలు ఎస్ట్రాల ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం అదనంగా మూడు కోట్ల యాభయి లక్షల రూపాయలు మంజూరు చేయగలదని అందుకు ప్రతిపాదనలు సమర్పించ మని డైరెక్టర్ వివరించారు

ఉత్పత్తి ఇరవయి తొమ్మిది నూలు మిల్లులలో మూడు మిల్లులు మెదక్‌లో ఏర్పాటవుతాయి వచ్చే అయిదేళ్లలో చేనేతరంగంలో వస్త్రాల ఉత్పత్తి మూడు వందలఇరవయి కోట్ల మీటర్ల నుండి నాలుగు వందల కోట్ల మీటర్లకు పెంచాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది

జనతా అధ్యక్షుని అభిప్రాయం

కంపూచియా గుర్తింపు చైనా భారత్ మైత్రీకృషికి బంగం

అల్లాహాబాద్, జూలై 13 : భారతప్రభుత్వం కంపూచియాను గుర్తించనందువల్ల చైనాతో సంబంధాలు పునరుద్ధరణ దెబ్బతినవచ్చునని ఎలా లభ్యమైన శ్రీ చంద్రశేఖర్ విన్న ఇటీవ వివేచిస్తూ అన్నారు.

ఈ గుర్తింపు వల్ల అలీన రాజ్యాల మన ఉద్యమానికి కొన్ని అనుమానాలు రేకెత్తాయని కూడా ఆయన అన్నారు.

కాంగ్రెస్ ఐ లో చేరే ప్రశ్న లేదు చంద్రశేఖర్

తాను శ్రీమతి గాంధి పార్టీలో చేరే అవకాశం ఉందంటూ కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు కేవలం బూటకం అని శ్రీ చంద్రశేఖర్ ఖండించారు.

తాను శ్రీమతి గాంధి పార్టీలో చేరే అవకాశం గాని, ఇంకా ఏ పార్టీలో చేరే అవకాశం గాని ఏమీ లేదని ఆయన అన్నారు.

ఈశాన్య ప్రాంతంలో గూడ్సురైళ్ల ఆపివేత: అవసర సరుకుల రవాణాకు దెబ్బ

న్యూఢిల్లీ, జూలై 13 : ఈశాన్య ప్రాంతానికి అత్యవసర సరకుల సరఫరాను చేపట్టిన గూడ్సు రైళ్లు బంగ్లాదేశ్‌లో అందోళనలు జరుగుతున్నాయి. ఇప్పటికే వ్యక్తులకు సంబంధించిన లగేజ్‌లు తరలించబడుతున్నాయి.

ఈ ప్రాంతానికి సరుకు నిండిన వ్యాగన్ రవాణా గత ఆరు మాసాలలో 25 శాతం తగ్గినట్లు అధికారులు తెలియజేశారు. వ్యాగనులు ఇకపైనా ఏర్పాటు చేయబడుతూ ఉండటం, ఇప్పుడు, సంబంధ వాగనులు విడుదల రవాణాకు రైళ్లలో ప్రాధాన్యం యివ్వబడుతుందని వారు చెప్పారు.

దుర్భిక్షం ఏర్పడినందువల్ల వ్యాగనులు మూడ్సు రైళ్లు బంగ్లాదేశ్‌లో అందోళనలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఎన్నో రోజుల తరబడి కదలకుండా ఉండిపోయాయి. ఈ ప్రాంతానికి సరుకు నిండిన వ్యాగన్ రవాణా గత ఆరు మాసాలలో 25 శాతం తగ్గినట్లు అధికారులు తెలియజేశారు. వ్యాగనులు ఇకపైనా ఏర్పాటు చేయబడుతూ ఉండటం, ఇప్పుడు, సంబంధ వాగనులు విడుదల రవాణాకు రైళ్లలో ప్రాధాన్యం యివ్వబడుతుందని వారు చెప్పారు.

ఈశాన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డిపార్టుమెంట్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రయినింగ్

పెడ్యూలు కులములు మరియు పెడ్యూలు తెగలవారికి సేతు ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజి.

ప్రకటన నెం. 3/80

ఈ క్రింద తెలు కోవరం రిజర్వు చేయబడిన 159 ఉద్యోగాలకై పెడ్యూలు కులములు మరియు పెడ్యూలు తెగల అభ్యర్థుల నుండి సూత్రమే దరఖాస్తులు యీ క్రింది సంతకందారునికి తేది 25—7—1980 వాడు తపాలా చేరునట్లు కోరబడుచున్నవి. అటుపు / అమ ఆంధ్రప్రదేశ్‌నందుగల ఏదేని ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజీనందు యింతవరకు తమపేరు నమోదు కాలేదని యడల రిజిస్టరు కాలేదని తెలియు.

1. ఫుడ్ ప్రాసెస్సింగ్ ఇన్‌స్టిట్యూట్:

(ఎ) టెక్నికల్ అసిస్టెంట్ ఇన్ ట్రైనింగ్: 1. ఎస్.ఎస్.సి. వయసు 35 యేండ్లు. జీతం: రూ. 430—810. పనిస్థలం: హైదరాబాద్. అర్హతలు: హోటల్ మానేజ్‌మెంట్ మరియు కేటరింగ్ టెక్నాలజీలో డిప్లమా. (బి) క్లర్క్/టైపిస్ట్/ఎస్.ఎస్.సి. వయసు: 35 యేండ్లు. జీతం: రూ. 750—1800 పనిస్థలం: హైదరాబాద్. అర్హతలు: బి. కాం. లేదా హోటల్ మేనేజ్‌మెంట్ మరియు కేటరింగ్ టెక్నాలజీలో డిప్లమా. (సి) క్లర్క్/టైపిస్ట్/ఎస్.ఎస్.సి. వయసు: 35 యేండ్లు. జీతం: రూ. 750—1800 పనిస్థలం: హైదరాబాద్. అర్హతలు: బి. కాం. లేదా హోటల్ మేనేజ్‌మెంట్ మరియు బుక్ కీపింగ్‌నందు 3 యేండ్ల అనుభవం. (డి) క్లర్కునందు డిప్లమా స్టెనోగ్రఫీ: 1. ఎస్.ఎస్.సి. వయసు: 35 యేండ్లు. జీతం: రూ. 750—1800 పనిస్థలం: హైదరాబాద్. అర్హతలు: బి. కాం. లేదా హోటల్ మేనేజ్‌మెంట్ మరియు కేటరింగ్ టెక్నాలజీలో డిప్లమా. (ఇ) కుక్ గ్రేడు—II: 1. ఎస్.ఎస్.సి. వయసు: 35 యేండ్లు. జీతం: రూ. 750—1800 పనిస్థలం: హైదరాబాద్. అర్హతలు: కేటరింగ్ మరియు కాన్వెక్షనరీనందు క్రాఫ్ట్ సర్టిఫికేట్ కోర్సు.

2. ఆర్.ఎస్./డబ్ల్యు మరియు అడ్మినిస్ట్రేషన్:

(ఎ) హాస్టల్ వార్డెన్లు: 6. ఎస్.ఎస్.సి. మరియు 2 ఎస్.టి. వయసు: 35 యేండ్లు. జీతం: రూ. 700—1200. జోన్ V అర్హతలు: ఎల్.సి.ఇ. (బి) బయోఫిజిక్స్/హైడ్రోలాజిస్ట్: 1. ఎస్.సి. మరియు 1. ఎస్.టి. జీతం: రూ. 700—1200. పనిస్థలం: ఆంధ్రప్రదేశ్. అర్హతలు: హైడ్రోలాజీనందు ఎం.ఎస్.సి. లేదా ఎం.ఎస్.సి. (టెక్నిక్) లేదా ఎం.టెక్ మరియు ఫీల్డ్‌లో నీటి పరిశోధనలో ఒక యేడు అనుభవం.

3. జిల్లా కలెక్టర్ మరియు స్పెషల్ ఆఫీసర్:

(ఎ) బి.ఇడి. గ్రేడ్—II స్కూల్స్ అసిస్టెంట్: 13. ఎస్.టి. వయోపరిమితి లేదు. జీతం: రూ. 575—950. పనిస్థలం: మెహబూబ్‌నగర్. అర్హతలు: బి.ఎస్.సి. (టి.సి.సి.) బి.ఎస్.సి. (ఎం.సి.సి.) మరియు అర్హత్సనందు గ్రేజుయేట్. (బి) ఎస్.జి.బి.టి. 48 ఎస్.టి. వయోపరిమితి లేదు. జీతం: రూ. 450—700 పనిస్థలం: మెహబూబ్‌నగర్, కాకినాడ. అర్హతలు: ఎస్.జి.బి.టి. శిక్షణ పొందియుండాలి. (సి) పాండ్ పండితులు: గ్రేడ్—II. 5 ఎస్.టి. వయోపరిమితి లేదు. జీతం: రూ. 530—850. పనిస్థలం: మెహబూబ్‌నగర్. అర్హతలు: పండిత శిక్షణతోపాటు భూషణ్ లేదా విద్వాన్.

4. తిరుమల తిరుపతి దేవస్థానం

(ఎ) అసిస్టెంట్ లైబ్రేరియన్: 1. ఎస్.సి. వయసు: 35 యేండ్లు. జీతం: 425—650. పనిస్థలం: తిరుపతి. అర్హతలు: బి.ఏ., బి.ఎస్.సి. లేదా బి. కాం. డిగ్రీతోపాటు లైబ్రరీ సైన్సునందు డిగ్రీ లేదా డిప్లమా. (బి) కంపోజిటర్స్ గ్రేడు—II. (కన్నడ మరియు సంస్కృతం) 3. ఎస్.సి. మరియు/ఎస్.టి. వయసు: 35 యేండ్లు. జీతం: 410. పనిస్థలం: తిరుపతి. అర్హతలు: VIII తరగతి అయివుండి, గుర్తింపబడిన ప్రెస్‌నందు 3 యేండ్ల ప్రాక్టికల్ అనుభవం. (సి) టెక్స్ ఆపరేటర్: 1. ఎస్.సి. వయసు: 35 యేండ్లు. జీతం: రూ. 425. పనిస్థలం: తిరుపతి. అర్హతలు: పి.హెచ్.ఎస్.సి. అయివుండి టెక్స్ ఆపరేటర్ కోర్సునందు సర్టిఫికేటు.

5. కలెక్టర్ పంచాయితీ విభాగం:

శానిటరీ ఇన్‌స్పెక్టర్: 1. ఎస్.టి. వయసు: 35 యేండ్లు. పనిస్థలం: [illegible] జిల్లా. అర్హతలు: పి.హెచ్.ఎస్.సి. అయివుండి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సర్టిఫికేటు.

6. తెలుగు అకాడెమీ:

పబ్లికేషన్ అసిస్టెంట్: 1. ఎస్.టి. వయసు: 30 యేండ్లు. జీతం: రూ. 480—900. పనిస్థలం: హైదరాబాద్. అర్హతలు: తెలుగునందు మొదటి లేదా రెండవ తరగతి ఎం.ఏ. లేదా బి.ఏ. స్థాయి ఇంగ్లీషు పరిజ్ఞానంతో ఎం.ఒ.ఎల్.

7. నిజాం షుగర్ ఫ్యాక్టరీ:

అక్కౌంట్స్ ఆఫీసర్: 1. ఎస్.సి. వయసు 33 యేండ్లు. జీతం: 800—1500. అర్హతలు: ఎం. కాం. అయివుండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అక్కౌంట్స్ ఆఫ్ ఇండియానందు సభ్యుడిగా ఉండాలి.

8. హిందూస్థాన్ జింక్ లిమిటెడ్

(ఎ) జూనియరు టెక్నికల్ అసిస్టెంట్ ట్రయినీ (మెకానికల్) 1. ఎస్.టి. వయసు: 33 యేండ్లు. స్టైపెండ్: రు. 465 పనిస్థలం: విశాఖపట్నం. అర్హతలు: ఎల్.ఎం.ఇ. నందు 1 వ తరగతి కల్గి లూ రంగంలో ఒకటినుండి రెండేండ్ల అనుభవం. (బి) జూనియరు టెక్నికల్ అసిస్టెంట్ ట్రయినీ (ఎంట్రప్రెనియర్) 1. ఎస్.టి. వయసు: 33 యేండ్లు. స్టైపెండ్: రు. 465. పనిస్థలం: విశాఖపట్నం. అర్హతలు: 1 వ తరగతి ఎస్.ఇ.ఇ. అయివుండి, లూ రంగంలో ఒకటినుండి రెండేండ్ల అనుభవం.

9. డ్రైడాక్:

(ఎ) డ్రాఫ్ట్స్‌మెన్ గ్రేడు—II—1. ఎస్.టి. వయసు: 30 యేండ్లు. జీతం: రు. 330—650. పనిస్థలం: విశాఖపట్నం. అర్హతలు: మెట్రిక్ అయివుండి 3 యేండ్ల ఆర్కిటెక్చరల్ కోర్సు. (బి) సూపరింటెండెంట్ బి/ఆర్. గ్రేడు II 7 ఎస్.సి. మరియు 3 ఎస్.టి. వయసు: 30 యేండ్లు. జీతం: రు. 425—700. పనిస్థలం: విశాఖపట్నం. అర్హతలు: ఎల్.సి.ఇ. (సి) సర్వేయరు అసిస్టెంట్ గ్రేడు II. 3 జి.సి.సి. మరియు 2 ఎస్.టి. వయస్సు 30 యేండ్లు. జీతం: 425—700. పనిస్థలం: విశాఖపట్నం. అర్హతలు: ఎల్.సి.ఇ.

10. అగ్రో ఎకనామిక్ రిసర్చ్ సెంటర్:

రిసర్చ్ ఆఫీసరు: 1 ఎస్.సి. జీతం: రు. 700—1600. పనిస్థలం: హైదరాబాద్. అర్హతలు: సోషియల్ అంతో పాలజీనందు లేదా సోషియాలజీనందు మొదటి లేదా రెండవ తరగతి ఎం.ఏ. మరియు పల్లెటూళ్ళకు నిర్వహించుట మరియు పరిశీలించుటలో సమగ్ర ప్రాక్టికల్ ప్రావీణ్యంలో పీల్డ్ సర్వేనందు అనుభవం.

11. తిరుమల ఇండిస్ట్రీస్ డెవలెప్మెంట్ కార్పొరేషన్:

డ్రయింగ్ మానేజర్ (పుట్‌వేర్ మరియు లెదర్ టెక్నాలజీ) 1. ఎస్.సి. జీతం: 1150—1800. పనిస్థలం: హైదరాబాద్. అర్హతలు: లెదర్ ఫుట్‌వేర్ టెక్నాలజీనందు డిప్లమా గల్గి సేరూరు పరిశ్రమలో పుట్ వేర్ లెదరు సూత్రాలు తయారు చేయుట 7 యేండ్ల అనుభవం.

12. పద్మావతి వుమెన్స్ పాలిటెక్నిక్:

ఫిజిక్స్‌నందు అసిస్టెంట్ లెక్చరరు: 1 ఎస్.టి. వయసు: 30 యేండ్లు. జీతం: రు. 480—900. పనిస్థలం: తిరుపతి. అర్హతలు: ఫిజిక్స్‌నందు 50% మార్కులతో ఎం.ఎస్.సి.

13. కంటోన్మెంట్ బోర్డు:

కంపౌండర్: 1. ఎస్.సి. వయసు 30 యేండ్లు. జీతం: 462. పనిస్థలం: సికింద్రాబాద్. అర్హతలు: కెమికల్ ఫార్మాసీనందు డిప్లమా.

14. పోస్ట్స్ అండ్ టెలిగ్రాఫ్స్ సర్కిల్:

జూనియర్ ఇంజనీర్ (సివిల్) 4 ఎస్.సి. మరియు 2 ఎస్.టి. వయసు 30 యేండ్లు. జీతం: రు. 425—700. పనిస్థలం: ఏ.పి. అర్హతలు: ఎల్.సి.ఇ.

15. ఏ.పి. స్టేట్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్:

సేల్స్‌మెన్—కం— అక్కౌంటెంట్: 1 ఎస్.సి. వయసు: 30 యేండ్లు. జీతం: 340—640. పనిస్థలం: ఏ.పి. అర్హతలు: బి. కాం. రెండవ తరగతి అయివుండి షెడ్యూల్ కులానికి చెందినవారు. అర్హతలు: టైపు రైటింగ్ హయరు మరియు షార్టు హాండ్ హయర్.

16. డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్:

(ఎ) డెమాన్‌స్ట్రేటర్: 1 ఎస్.టి. వయసు: 30 యేండ్లు. జీతం: రు. 650—1100. పనిస్థలం: విశాఖపట్నం, శ్రీకాకుళం. అర్హతలు: ఎల్.సి.ఇ. (బి) కమర్షియల్ ప్రాక్టీస్‌నందు అసిస్టెంట్ లెక్చరర్: 1. ఎస్.సి. వయసు: 36 యేండ్లు. జీతం: 750—1300. పనిస్థలం: ఏ.పి. అర్హతలు: కామర్స్ మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌నందు మొదటి తరగతి డిగ్రీ గల్గి వుండి, టైపురైటింగ్ మరియు షార్టు హాండ్ హయర్.

17. హెడ్ పెర్సనల్ మానేజర్ అడ్మినిస్ట్రేషన్:

లేక్ టెర్మినియన్ (ఎ) 1. ఎస్.సి. వయసు 40 యేండ్లు. జీతం: రు. 320—400. పనిస్థలం: శ్రీహరికోట. అర్హతలు: లేబర్ వెల్ఫేర్‌నందు డిప్లమా.

18. డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్:

డ్రాఫ్ట్స్‌మెన్: 1 ఎస్.సి. మరియు 1 ఎస్.టి. వయసు 35 యేండ్లు. జీతం: రు. 330—560. పనిస్థలం: హైదరాబాద్. అర్హతలు: ఐ.టి.ఐ. డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్.

19. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్:

ఫిజియో థెరపిస్ట్: 1. ఎస్.సి. 35 యేండ్లు. జీతం: రు. 750—1300. పనిస్థలం: జోన్ II. అర్హతలు: బి.ఏ. లేదా ఎ.ఎస్.సి. శ్రేణినందు ఫిజియో థెరపీలో ఒక యేడాది ట్రయినింగ్ సర్టిఫికేటు.

20. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా

అసిస్టెంట్ (స్టెనో—టైప్): 1. ఎస్.టి. వయసు: 40 యేండ్లు. జీతం: 440—814. పనిస్థలం: విశాఖపట్నం. అర్హతలు: హెచ్.ఎస్.సి. అయివుండి టైపు రైటింగ్ హైయరు, మరియు షార్టు హాండ్ లోయరు.

21. జిల్లా విద్యాధికారి:

(ఎ) ఎస్.జి.బి.టి.— 3 ఎస్.టి. వయసు: 35 యేండ్లు. జీతం: రు. 540 పనిస్థలం: కర్నూలు, ఏలూరు అర్హతలు: ఎస్.జి.బి.టి ట్రయినింగ్.

22. విశాఖపట్నం పోర్టు ట్రస్టు:

(ఎ) క్లేజర్: 1. ఎస్.సి. మరియు 1 ఎస్.టి. వయసు: 30 యేండ్లు. జీతం: రు. 425—660. పనిస్థలం: విశాఖపట్నం. అర్హతలు: ఎస్.సి.ఇ. లలో వుండి ఒక యేడాది పీల్డు అనుభవం. (బి) లాస్ట్ ఆఫ్ స్టెంట్: 1. ఎస్.టి. జీతం: రు. 480—806. వయసు: 30 యేండ్లు. పనిస్థలం: విశాఖపట్నం. అర్హతలు: హైస్కూల్ ఎస్.సి. అయివుండి, రక్తం, మూత్రం పరీక్షలు ఎక్సరాలపంటి కెమికల్ లేబరేటరీ పనిలో ప్రభుత్వ సర్టిఫికేటు.

23. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి:

(ఎ) వార్డెన్ గ్రేడు—II ఎస్.టి. జీతం: రు. 450—700. పనిస్థలం: తూర్పు గోదావరిజిల్లా, మెట్ల మహబూబ్ నగరు, అర్హతలు: ఎస్.జి.బి.టి. (బి) మేట్రన్ గ్రేడు—II. 1 ఎస్.టి. జీతం: రు. 450—700. పనిస్థలం: తూర్పు గోదావరిజిల్లా. అర్హతలు: ఎస్.జి.బి.టి.

24. కమీషనరి అండ్ స్పెషల్ ఆఫీసర్:

ఉర్దూ హైయరు గ్రేడు టీచర్ 1. ఎస్.సి. జీతం: 180—350. పనిస్థలం: విజయనగరం. అర్హతలు: 7 తరగతి అయి వుండి ఉర్దూ హైయర్ గ్రేడు టీచర్స్ ట్రయినింగ్. (బి) ఎస్.జి.బి.టి. 1 ఎస్.టి. జీతం: రు. 250—430. పనిస్థలం: పిఠాపురం. అర్హతలు: ఎస్.జి.బి.టి. ట్రయినింగ్ (సి) హైయర్ గ్రేడు టీచర్: 1 ఎస్.టి. జీతం: రు. 410—625. పనిస్థలం: తుని మునిసిపాలిటీ. అర్హతలు: హయర్ గ్రేడు టీచరు ట్రయినింగ్ (డి) హెల్త్ విజిటరు 1. ఎస్.టి. వయసు. 30 యేండ్లు. జీతం: రు. 290—530. పనిస్థలం: హైదరాబాద్. అర్హతలు: హెల్త్ విజిటర్సు డిప్లమా.

25. హైదరాబాద్ అర్బన్ డెవలెప్మెంట్ అథారిటీ:

(ఎ) సర్వేయరు: 2 ఎస్.టి. వయసు 30 యేండ్లు. జీతం: రు. 290—520 పనిస్థలం: హైదరాబాద్. అర్హతలు: ఇంటర్ డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్. (బి) అర్కిటెక్చరల్ డ్రాఫ్ట్స్‌మెన్: 1 ఎస్.టి. వయసు 30 యేండ్లు. జీతం: రు. 410—750. పనిస్థలం: హైదరాబాద్. అర్హతలు: అర్కిటెక్చరల్ డిప్లమా (సి) అసిస్టెంట్ అర్కిటెక్చరల్ డ్రాఫ్ట్స్‌మెన్. 1. ఎస్.టి. వయసు: 30 యేండ్లు. జీతం: రు. 290—520. పనిస్థలం: హైదరాబాద్. అర్హతలు: ఐ.టి.ఐ. డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్.

26. పంచాయతీరాజ్:

జియో ఫిజిస్ట్—1 ఎస్.సి. వయసు 35 యేండ్లు. జీతం: రు. 800—1450 పనిస్థలం: తెలంగాణ్రాంతం. అర్హతలు: ఎం.ఎస్.సి. (టెక్నికల్) లేదా జియోఫిజిక్స్ లందు ఎం.టెక్.

27. ఎన్.ఎస్.ఎల్.సి. సర్కిల్:

డ్రాఫ్ట్స్‌మేన్ గ్రేడు III. 1. ఎస్.టి. వయసు: 35 యేండ్లు. జీతం: రు. 500—800. పనిస్థలం: జగ్గయ్యపేట. అర్హతలు: ఐ.టి.ఐ. డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్. (బి) క్లేజరు. 1 ఎస్.టి. వయసు: 35 యేండ్లు. జీతం: 450—700. పనిస్థలం: హైదరాబాదు. అర్హతలు: అర్కిటెక్చరు నందు డిప్లమా.

29. ఇరిగేషన్ అండ్ పవర్ డిపార్టుమెంట్:

(ఎ) పర్యవేక్షకుడు: 1. ఎస్.టి. వయసు: 35 యేండ్లు. జీతం: 180. పనిస్థలం: నిడదవోలు. అర్హతలు: ఎల్.సి.ఇ. (బి) క్లేజరు: 3 ఎస్.టి. వయసు: 35 యేండ్లు. జీతం: రు. 260—450. పనిస్థలం: నిజామాబాద్, కరీంనగరు, శ్రీరాం సాగరు ప్రాజెక్టు (పోచంపాడు) అర్హతలు ఐ.టి.ఐ. డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్ / ఐ.టి.ఐ. డ్రాఫ్ట్స్‌మెన్ మెకానికల్. (సి) డ్రాఫ్ట్స్‌మెన్ గ్రేడు—3&4 ఎస్.సి. 1 ఎస్.టి. వయసు: 35 యేండ్లు. జీతం: 500. పనిస్థలం: పోచంపాడు ప్రాజెక్టు. అర్హతలు: ఐ.టి.ఐ. డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్.

30. ఏ.పి.ఎస్.ఐ.డి.సి.

(ఎ) డ్రాఫ్ట్స్‌మెన్ (సివిల్) 2 ఎస్.టి. వయసు: 40 యేండ్లు. జీతం: రు. 280—430. పనిస్థలం: హైదరాబాద్. అర్హతలు: ఐ.టి.ఐ. డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్. (బి) మోటారువైండరు. 4 ఎస్.సి. మరియు 5 ఎస్.టి. వయసు: 40 యేండ్లు. పనిస్థలం: హైదరాబాద్. అర్హతలు: ఎస్.సి.ఇ.

31. భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్:

స్టెంటిఫిక్ అసిస్టెంట్ గ్రేడు III 1 ఎస్.సి. వయసు: 30 యేండ్లు. జీతం: రు. 520—760. పనిస్థలం: హైదరాబాద్. అర్హతలు: ఫిజికల్ కెమిస్ట్రీ/ఎలక్ట్రో కెమిస్ట్రీనందు 60 శాతం మార్కులకు తగ్గకుండా ఎం.ఎస్‌సి.

32. సెంట్రల్ ఎక్సైజ్:

స్టెనోగ్రాఫరు. 2 ఎస్.టి. వయసు 35 యేండ్లు. జీతం: రు. 330—560 పనిస్థలం: ఏ.పి. అర్హతలు: సెంట్రిక్ అయి వుండి షెర్టు హాండ్ టైపు రైటింగ్ హైయరు, మరియు షార్టు హాండ్ లోయరు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయము

ప్రకటన

1980 అక్టోబరులో నిర్వహించే బి.ఎ., బి.ఎస్.సి., బి.కామ్., బి.ఎ. (ప్రాక్టికల్), బి.ఎస్.సి. (హోమ్‌సైన్స్), బి.మ్యూజిక్, బి.ఇడి., సంగీత విశారద పరీక్షలు మరియు వోరియంటర్ టైటిల్ పరీక్షలకు యూనివర్సిటీ అధికారులు దరఖాస్తులను స్వీకరించి రిజిస్ట్రేషను చేసుకొనుటకు అపరాధ రుసుం లేకుండా గడువు తేది 25 ఆగస్టు 1980అని ఇందు ఎమూలముగా తెలియచేయబడినది.

పరీక్షల రిజిస్ట్రేషన్ కొరకు నిర్ణీత దరఖాస్తు ఫారములను ఒక్కొక్కటికి రూ. 2— వంతున చెల్లించి స్వంత చిరునామా వ్రాసి స్టాంపులు అంటించిన 10 × 25 సెం.మీ. సైజు కవరును పంపి ఈ క్రింది సంతకందారుని నుంచి పొందవచ్చును. సైరుసుమును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/ఆంధ్రాబ్యాంక్ చెలాసు ద్వారా మాత్రమే చెల్లించవలెను. పోస్టల్ ఆర్డర్లు, మనియార్డర్లు, ట్రెజరీ చెలానులు అంగీకరించబడవు.

పరీక్షలు 1 అక్టోబరు 1980 బుధవారం నుంచి ప్రారంభము కాగలవు.

వై. అర్జారు.

ఎం. కుటుంబరావు,

కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్

నీలం సంజీవరెడ్డి భవన్,

తిరుపతి, తేది: 8.7.1980.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

సాల్ట్ బ్రెడ్ సరఫరా కోసం సీలువేసిన టెండర్లను ఈ క్రింది సంతకపు దారునిచే 25 7 80 సా. 3గంటల వరకు స్వీకరించబడి అదే రోజు సా. 3.30 గంటలకు తెరువబడును. ధరావతు రు. 392 [మూడువందల తొంభయి రెండు రూపాయలు మాత్రం] నగదుగా, డివిజనల్ క్యాషియర్, దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్ వారికి 21.7.80 న మ. 3 గం. లోగా చెల్లించాలి.

సరఫరా చేయవలసినది: [1] బ్రెడ్‌బిస్కెట్స్ [ఒక్కొక్క లోవ్ 300 గ్రాములు]

ధరావతు : రు. 392/—

కాంట్రాక్టు : 1.9.80 నుంచి 31.3.81 వరకు మాత్రమే.

టెండరు ఫారములు [ఇతరులకు మార్చు కొనరాదు] షెడ్యూలు షరతులు, నిబంధనలను ఒక్కొక్క సెట్టుకు రు. 2.00 వంతున 24.7.80 సా 4గంటల వరకు విక్రయించెదరు. పోస్టులో టెండరు ఫారముల వేగిరాలు పంపుటకు అదనంగా రు. 2.00 [రెండు రూపాయలు మాత్రం] ఈ ఆఫీసులో పోస్టు ఛార్జీల నిమిత్తం చెల్లించవలెను.

డివిజినల్ మెడికల్ ఆఫీసర్

దక్షిణమధ్యరైల్వే, గుంతకల్.

Pub. 196/80—01

పుండి టైపు రైటింగ్ హయరు మరియు షార్టుహాండ్‌లో షార్టుహాండ్ నందు నిముషమునకు 100 మాటల వేగం.

సరిభాస్తు చేయవలసిన విధానం:

అభ్యర్థులు లేదా కాగితంపై యీ క్రింది సమాచారం తెలియపర్చుచు, దరఖాస్తులను

Regnl. Emp Officer I/c, State Emp. Exchange for S. Cs & STs, Posnett Bhavan, Tilak Road, Hyderabad — 500 001.

వారి చిరునామాకు పంపవలెను. (1) దరఖాస్తు చేసిన ఉద్యోగం, (2) పూర్తి తపాలా చిరునామా, (3) పేరు, (4) పుట్టిన తేది (5) రిజిస్ట్రేషన్ నంబరు మరియు ఎస్.సి. లు నంబరు) 6) రిజిస్ట్రేషన్ ఎంప్లాయ్‌మెంటు పక్షేంజి, (7) అర్హతలు, (8) అనుభవం, (9) కులం. నెరవు నం. 6, 7, 8 మరియు 9 లకు బ్యాకులాగ్ సర్టిఫికెట్టు ఆటెస్టెడ్ కాపీలు జతపర్చవలెను. ఉద్యోగంలో వున్నవారు లభ్యర్థులు తమ దరఖాస్తులను వారి యజమానుల ద్వారా పంపవలెను. అసెంబ్లీ స్థాన అర్హతలు మరియు అనుభవం విషయాలు సంతృప్తి పర్చకపోయిన యెడల దరఖాస్తులు పరిశీలించబడవు.

అర్హతలు: ఎస్.సి. 2, 9 (బి), (డి) 14 29 (ఎ) లకు ఎల్.సి.ఇ. 18, 25 (ఎ), (సి) 27, 28 (ఎ), 29 (బి) (సి), 30 లకు హెచ్.ఎస్.సి. అయి వుండి, ఐ.టి.ఐ. డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్, 3 (బి), 21 (ఎ), 23 24 (బి) లకు హెచ్.ఎస్.సి. అయి వుండి ఎస్.టి.బి.టి.

ఏయో పరిమితులు: వరుస నం. 1, 4, 5, 18, 19, 21, 23, 26, 27, 28, 29 లకు 35 యేండ్లు.

ఏయో పరిమితి వరుసనం. 2, 6, 9 (ఎ), 12, 13, 14, 15, 22, 23, 31 లకు 30 యేండ్లు.

పనిస్థలం—వరుసనం. 1, 6, 11, 18, 24 (బి), 25, 28 (బి) 30, 31 లకు హైదరాబాద్‌పట్టి.

సంప్రదించుట: ఎస్.సి. షెడ్యూలుకులం, ఎస్.టి. షెడ్యూలు తెగ.

(సం) బి. ఎస్. వాఘే,

డైరెక్టర్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రయినింగ్.

DIPR No. 1068/C2/Advt/80

ఉద్యోగము

నెలకు జీతము రూ. 650లు. మా సంస్థ తరపున ప్రతినెల రూ. 50,000లు మొత్తము నిలువ కలిగిన వీటిని బిడ్ చేసిన వారికి ఉద్యోగము గారంటీ.

వివరములకు : గోదావరి చిట్ ఫండ్, గుంటూరు—522003, పి.సి. నెం. 24166.

వైద్యము

వాస్తవానికి కుష్ఠు వ్యాధి భయంకరమైనది కాదు!

ఈ వ్యాధిగ్రస్తులు ఎందరో పరీక్ష పొంది బాగుపడి మీ క్రింది అడ్రసులో ఉచిత సలహాకై సంప్రదించండి. ఇట్లు,

Dr. Kameshwar Rao,
Bapu Ayurveda Nilayam,
S. R. Nagar, Hyd-38.
Phone: No 261445.

తమిళనాడు ఖాది అండ్ విలేజి ఇండస్ట్రీస్ బోర్డు

మద్రాసు-1.

గ్రామీణ కుమ్మర పరిశ్రమలో ఆధునిక నైన పద్ధతులపై 6 నెలల మాస్టర్ పాటరీ కోర్సులో ప్రవేశమునకు పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి. కోర్సు 1—8—1980న ప్రారంభమగును. దరఖాస్తుదారుడు 8వ స్టాండర్డు వరకు చదివి యుండవలెను. లేదా కుమ్మర పరిశ్రమలో పూర్వానుభవము కలిగియుండవలెను. వయసు 18 నుంచి 35 సంవత్సరముల మధ్య యుండవలెను. సంప్రదాయ కుమ్మర వృత్తిగల కుటుంబాలకు చెందిన అభ్యర్థులకు మరియు రిజిస్టర్డు సంస్థలు, సంఘములచే సిఫార్సు చేయబడిన వారికి ప్రాధాన్యత యివ్వబడును. శిక్షణ కాలములో రు. 120 వంతున స్టయిపండు యివ్వబడును. కాస్ట్ మరియు కిచెన్ అడ్వాన్స్ డిపాజిటుగా రు. 100—లు చెల్లించవలెను. శిక్షణ ముగిసిన పిమ్మట యీ మొత్తం తిరిగి యివ్వబడును. సాధారణ కాగితముపై పేరు, అడ్రసు, పుట్టినతేది, విద్య, సాంకేతికఅర్హతలు, అనుభవము, సిఫార్సు చేస్తున్న సంస్థ పేరు తెలియజేస్తూ అభ్యర్థి సంతకముతో దరఖాస్తులను సూపరింటెండెంట్, రీజినల్ పాటరీ ట్రైనింగ్ సెంటర్, శ్వేతపేట, తిరూర్ [పోస్టు] తిరువళ్లూరు తాలూకా చెంగల్పట్టు జిల్లా, తమిళనాడు, పిన్—602025, కు. 22.7.1980న ఆలోగా అందచేయ్యవలసి వుంటుంది.

ఫణిపాల్ సింగ్,

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

భారత ప్రభుత్వము

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, తిరుచిరాపల్లి - 620 016

ఆయుధాల ఫ్యాక్టరీ—తిరుచిరాపల్లి—620016నందు: గ్రేడ్ అప్రెంటిస్‌షిప్ కు అవివాహితులైన భారత పౌరులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. శిక్షణ సంగతులు: అనర్హతల వివరాలు యీ క్రింది యివ్వబడినవి.

వయసు—లేదు 2—3—81 నాటికి 14 మరియు 19 యేండ్ల మధ్య వుండవలెను. షెడ్యూలు కులము షెడ్యూలు తెగలవారి విషయంలో 5 యేండ్లు (2) ఐ.టి.ఐ./ఐ.టి.సి. ఉత్తీర్ణులైన అభ్యర్థుల విషయంలో వారు ఐ.టి.ఐ./ఐ.టి.సి. నందు అదనపు గ్రేడులో పొందిన శిక్షణ కాలము కు కొమ్పు యేయో పరిమితులకు సడలింపబడును.

అర్హతలు—హయ్యరు సెకండరీ/స్కూలు ఫైనల్ పరీక్ష లేదా తత్సమానమైన పరీక్షకు లెక్కలు ఒక సబ్జెక్టు గాపుండి ఉత్తీర్ణులై వుండవలెను.

శారీరక ప్రమాణాలు—సంతృప్తి శారీరక పరిమాణము మరియు సామాన్య ఆరోగ్యము గలిగి వుండి ఏ విధమైన అంగ వైకల్యం గలిగి వుండరాదు.

శిక్షణ కాలం—మూడు యేండ్లు లేదా కొన్ని గ్రేడులకు అప్రెంటీసుల చట్టం 1961 క్రింద నిర్ణయించిన విధంగా వుండును.

స్టయిపండ్—శిక్షణయొక్క 1 వ యేడు కాలములో — రు. 130 నెలకు
శిక్షణయొక్క 2 వ యేడు కాలములో — రు. 140 నెలకు
శిక్షణయొక్క 3 వ యేడు కాలములో — రు. 150 నెలకు
శిక్షణయొక్క 4 వ యేడు కాలములో — రు. 200 నెలకు

పైవిధమైన ఆలవెన్సు చెల్లింపబడదు—ఐ.టి.ఐ./ఐ.టి.సి. నుండి వచ్చిన అభ్యర్థుల విషయంలో వారు ఇదివరకే పొందిన శిక్షణ కాలము కు వారికి స్టయిపండు నిర్ణయించుటకు పరిగణింపబడును.

ఫ్యాక్టరీనందు లభించగల సౌకర్యాలకులోబడి శిక్షణ యివ్వబడు గ్రేడులు. } ఫిట్టర్, టర్నర్, మెషినిస్ట్, గ్రైండరు, మిల్రైట్, మెకానిక్

ఈ ఉద్యోగాలలో కొన్ని షెడ్యూలు కులము షెడ్యూలు తెగల అభ్యర్థులకు రిజర్వు చేయబడినవి. ఈ సర్కులలో తగిన అభ్యర్థులు లభించనిపక్షంలో యీ భాగాలు రిజర్వు చేయబడనివిగా భావించబడును.

ఐ.టి.ఐ. క్రింది వాటిని ఆధారముగా అభ్యర్థుల ఎన్నిక చేయబడుతుంది.

(ఎ) తేది 9—11—80 నాడు ఇంట్రస్టు టెక్నికల్, స్కైమ్స్ మరియు ధారాళముపై ఏ చేతి (డ్రాయింగ్) పరీక్ష నుండి జరుపబడు వ్రాత పరీక్ష.

(బి) ఆయుధ ఫ్యాక్టరీ తిరుచిరాపల్లి (తమిళనాడు)నందు వద్ద జరుపబడు ఇంటర్వ్యూ నందు వైద్య పరీక్ష.

నిబంధనలు—బస్సుకైనా అభ్యర్థులకు—మైనరు అయితే వారి సంరక్షకుల లేఖ—ఒక కాంట్రాక్టు దాఖలు పర్చవలెను.

అప్రెంటీసులకు ఫ్యాక్టరీలందు ఏ విధమైన క్వార్టర్స్/హాస్టల్ సౌకర్యం కల్పించబడదు. శిక్షణ కాలమందు అభ్యర్థులు ఉచిత వైద్య సౌకర్యం పొందుటకు అర్హులు. శిక్షణ పూర్తియైన పిమ్మట వీరైన అప్రెంటీసులకు ఏదైన ఉద్యోగం పొందుటకు యత్నించబడదు. లేదా శిక్షణనిచ్చు ఫ్యాక్టరీలందు. ఏదైన ఉద్యోగమును అంగీకరించుటకు అభ్యర్థి అప్రెంటీసు చట్టంలోని నియమం నిబంధనలకు లోబడియుండాలని కోరడమైనది.

నిర్ణీత దరఖాస్తు ఫారమును జనరల్ మానేజరు ఆర్డ్నెన్స్ ఫ్యాక్టర

రు. 5 కోట్ల విలువైన వస్త్రాల ఉత్పత్తికి రాష్ట్ర జౌళి పరిశ్రమాభివృద్ధిసంస్థ సన్నాహం

[తంత్రప్రతిక ప్రతినిధి]

హైదరాబాద్, జూలై 13 : రాష్ట్ర జవులి పరిశ్రమాభివృద్ధి సంస్థ వర్తమాన సంవత్సరంలో మూడు కోట్ల రూపాయల విలువ గల నలభయి అయిదు లక్షల మీటర్ల వస్త్రాలను ఉత్పత్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నది

ఆ సంస్థ అధ్యక్షుడు శ్రీ వి. వెంకటరెడ్డి నేటి ఉదయం ఇక్కడ ఎత్తిన ప్రతి విషయంలో మాట్లాడుతూ తమసంస్థ ఉత్పత్తి చేసేవస్త్రాలు హీట్ సెటింగ్ ప్లాంట్‌లో ప్రాసెస్‌చేయబడడంవల్ల, తమసంస్థఉత్పత్తి చేసే దుస్తులకు మంచి ధర రాగలదని ఆశిస్తున్నట్లు తెలిపారు. బందరులోని ఈ ప్రాసెస్ చేసే హీట్ సెటింగ్ ప్లాంటు ఆగస్టు నుండి ఉత్పత్తి ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.

జవులి పరిశ్రమాభివృద్ధి సంస్థ ఉత్పత్తి చేసే వస్త్రాలు, దుప్పట్లు, దుస్తులను "అప్‌కో"ఎంపోరియంల ద్వారా విక్రయిస్తున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ, ఆర్. టి. సి, లివ్‌స్ మొదలయిన సంస్థలవారు సిబ్బందికి, విద్యార్థులకు యిచ్చే దుస్తులను జవులి పరిశ్రమాభివృద్ధి సంస్థ తయారు చేస్తున్నదని, శ్రీ వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఈ ఏడాది అప్‌కో సంస్థ కోసం జవులి పరిశ్రమాభివృద్ధి సంస్థ కోటి యాభయి లక్షల రూపాయల విలువగల ప్రత్యేక రకం వస్త్రాలను ఉత్పత్తి చేస్తుందని ఆయన తెలిపారు.

గిరిజన సంక్షేమ శాఖకుకూడా తమ సంస్థ వస్త్రాలను సరఫరా చేస్తున్నదని, ఆయనఅన్నారు. ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగం సంస్థలు తమకు మూడేళ్లపాటు అవసరమయిన దుస్తులు, వస్త్రాల కోసం ఆర్డరు యిచ్చినట్లయితే, తమ సంస్థ నేత పని వారికి నిరంతరంగా ఉపాధి కల్పించ గలదని ఆయన తెలిపారు.

ప్రధాని ఇరవయి అంశాల ఆర్థిక కార్యక్రమము ప్రకారం 1982—83 సంవత్సరాంతానికి ఇరవయి ఒక్క వేలమంది చేనేత కార్మికులకు పని కల్పించేందుకు తమసంస్థ చర్యలు తీసుకుంటున్నదని, శ్రీ వెంకటరెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం ఏడాదిలో ఆరు మాసాలు పనివుండే చేనేత కార్మికులకు రెండు వందల రోజులవరకైనా పని కల్పించే చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.

1980—81లో తమ సంస్థ కార్యక్రమాలకు కోటి ఇరవయి లక్షల రూపాయల సమకూర్చవలసిందిగా రాష్ట్రప్రభుత్వమును కోరినట్లు శ్రీ వెంకటరెడ్డి తెలిపారు. ఈ ఏడాది మూడు కోట్ల మీటర్ల జనతా వస్త్రాలను తమ సంస్థ ఉత్పత్తి చేస్తుందని, ఆయన పేర్కొన్నారు.

తమ సంస్థ నేత పనివారికి శిక్షణనివ్వడమే గాక దుస్తులను తయారు చేసి విదేశాలకు ఎగుమతి కూడా చేస్తున్నదని, ఆయన వెల్లడించారు. అఖిల భారత స్థాయి చేనేత అభివృద్ధిలో రాష్ట్ర సంస్థలకు సముచితమయిన ప్రాతినిధ్యం కలుగజేస్తే, చేనేత వస్త్రాలు, దుస్తుల విరివిగా విదేశాలకు ఎగుమతి చేసే అవకాశం ఏర్పడుతుందని శ్రీ వెంకటరెడ్డి వివరించారు.

1979—80లో తమ సంస్థకు విదేశాల నుంచి వచ్చిన ఎనభయి లక్షల రూపాయల ఆర్డరుకు కోటా విడుదల కానందున పూర్తి చేయలేకపోయినట్లు ఆయన చెప్పారు.

విదేశాలకు వస్త్రాల ఎగుమతికి సంబంధించి రాష్ట్ర జవులి పరిశ్రమాభివృద్ధి సంస్థకు ఎక్కువ కోటా కేటాయించాలని, శ్రీవెంకటరెడ్డి, కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్రం అందుకు సుముఖంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

పి. టి ఐ ఇలా తెలియజేస్తున్నది. తమ సంస్థ ఫ్రాన్స్, జర్మనీ, జపాన్ దేశాలకు కోటి నలభయిఅరు లక్షల రూపాయల విలువైన వస్త్రాలను, దుస్తులను ఎగుమతి చేసిందని ఆయన పేర్కొన్నారు.

విదేశ కొనుగోలుదారుల దోరణి అత్యంత ప్రోత్సాహకరంగా ఉన్నదని, ఆయన చెప్పారు. కోటా విషయంలో ఆంక్షలు లేకపోతే తమ సంస్థ ఎగుమతులు రెట్టింపు అయి ఉండేవని ఆయన అన్నారు.

నేతాజీ కుర్చీ 17 న కొనిరాక

నేతాజీ సుభాస్‌చంద్రబోస్‌కు చెందిన ఒక కొయ్య కుర్చీని జులై 17 వ తేదీన విమానంలో రంగూన్‌నుంచి కలకత్తాకు తెస్తున్నారు.

బర్మాలో భారత దౌత్య ప్రతినిధి, నేతాజీ సోదరుని కుమారుడు అయిన శ్రీ అమియానాథ్‌బోస్ ఆ కుర్చీని తీసుకువస్తారు. ఢిల్లీలోని ఎర్రకోటలో ఆ కుర్చీని భద్రపరుస్తారు.

ఆ కుర్చీ ఎతు యాభయి అయిదు అంగుళాలు. 1944 ఏప్రిల్ అయిదవ తేదీన రంగూన్‌లో "ఆజాద్ హింద్ బ్యాంక్"కు ప్రారంభోత్సవం చేసేటప్పుడు నేతాజీ ఆ కుర్చీని ఉపయోగించారు.

ఎత్తిను వెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు కలకత్తా విమానాశ్రయంలో ఆ కుర్చీని స్వీకరిస్తారు. ఆ తర్వాత ఆ కుర్చీని వలాంచనమయిన పూరేగింపులో నగరానికి తీసుకువస్తారు. కలకత్తా అధ్యక్ష పోలీసులు, పోలీసు బ్యాండ్ ఈ పూరేగింపులో పాల్గొంటారు.

నేతాజీకి సంబంధం వున్న "మహా జతిసదన్"లో ఆ కుర్చీని వుంచుతారు. అక్కడ నుంచి ఢిల్లీకి తీసుకుపోతారు.

రు. 910.64 కోట్లు ఆదాయం పన్ను బకాయి

న్యూఢిల్లీ, జులై 13 : ఆదాయం పన్ను కార్పొరేషన్ పన్ను బకాయిల మొత్తం 1979 మార్చి 31 కి రు 910.64 కోట్లున్నదని భారత్ కంట్రోలర్, ఆడిటర్ జనరల్ నివేదిక ద్వారా తెలుస్తున్నది.

ఇందు 1968—69 సంవత్సర పూర్వపు బకాయి రు. 76 97 కోట్లు, 1969—76 మధ్య కాలపు బకాయి రు 249 5 కోట్లు. రు 154.7 కోట్ల పన్ను బకాయి అనామతుగా ఉంచబడింది.

1978, ఏప్రిల్‌నుండి 1979 మార్చి వరకు గల ఆదాయం పన్నుశాఖ వత్రాలనుగమనించగా 28,304 సందర్భాలలో మొత్తం రు 21.9 కోట్ల పన్ను తక్కువ అంచనా చేయబడినది కనిపించింది. ఇదే కాకుండా నిబంధనల పాటింపులో అనేక లోపాలు కూడా కనిపించాయి.

గణనాల్లో పొరపాట్లవల్ల, ఆర్థిక చట్టంలోని అంశాల పాటింపులోని లోపాలవల్ల, ఎగుమతి ప్రోత్సాహాల విషయంలో అవకతవకలు, తదితరాలవల్ల ఈ తక్కువ అంచనాలు జరిగినట్లు చెప్పబడింది.

సంపదపన్ను, బహుమతి పన్ను, ఎస్టేటు సుంకాల విషయంలో కూడా తక్కువ అంచనాలు జరిగినట్లు ఆ నివేదికలో చెప్పబడింది.

1979 మార్చి 31 నాటికిపూర్తయి ఉండాల్సిన సంఖ్య అంతకు పూర్వపు సంవత్సరపు సంఖ్యకన్న తక్కువ అని—1978లో ఆ సంఖ్య 15 38లక్షలు, 1977 లో 17.42 లక్షలు ఉండగా, 1979 మార్చి 31 నాటికి ఆ సంఖ్య 19.26 లక్షలు ఉంది.

ఈ సంవత్సర కాలంలో అస్సెస్ చేయదగినవారి సంఖ్య 14721 పెరిగి, మొత్తం 3969965, అయిందని ఆ నివేదికలో తెలుపబడింది.

ప్రత్యక్ష పన్నుల క్రింద ఆ సంవత్సర కాలంలో వసూలైన మొత్తం ఆ క్రిందటి సంవత్సరం వసూలైనదానికన్నా రు. 122.79 కోట్లు ఎక్కువ ఉంది.

కస్టమ్సు ఆదాయంలో తక్కువ అంచనాలు, ఎక్కువ చెల్లింపుల మన్నగువానివల్ల రు 9 కోట్లు నష్టమయిందని చెప్పబడింది.

—— :o:— ——

మామూలు పాఠశాలల్లో వికలాంగులకు విద్య

న్యూఢిల్లీ, జులై 13 : వికలాంగులైన పిల్లలకు మామూలు పాఠశాలల్లో విద్య నేర్పేందుకు ఉపకి శింపబడిన కేంద్ర ప్రభుత్వ సమగ్ర విద్యా పథకాన్ని అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్‌తో సహా 11 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత రాష్ట్రములు అంగీకరించాయి.

ఇందుకు అంగీకరించిన ఇతర రాష్ట్రాలలో హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, పశ్చిమబెంగాలు, మణిపూర్ వున్నాయి.

ఈ పథకం క్రిందటి సంవత్సరం నుండి అమలులో ఉంది. ఈ రాష్ట్రాలకు చెందిన 81 పాఠశాలల్లో 1881 మంది వికలాంగులు చదువుతున్నారు.

అధికారసమాచారం ప్రకారం 1978—79లో ఈ పథకం కింద 7095 మంది అంధులకు సాంఘిక సంక్షేమ శాఖ స్కాలర్‌షిప్‌లు ప్రదానం అయింది. వీరికి జీవితంలో వ్యాయామోపక్రమ శక్తి కల్పించడం ఈ పథకం ఉద్దేశం

ప్రస్తుత సర్వేక్షణ సంవత్సరంలో ఈ ఉపకార వేతనాల సంఖ్య 8000కు పెంచబడవచ్చు

వికలాంగులకు ఆర్థిక పునరావాసం కల్పించేందుకై విద్యా శిక్షణ యిచ్చేందుకు పథకాలను కార్యక్రమాలను చేపట్టిన స్వచ్ఛంద సంస్థలకు గత సంవత్సరం ఈ మంత్రిత్వ శాఖ రు 96 లక్షలు సహాయం చేసింది.

ఇందుకై బడ్జెట్‌లో కేటాయించబడిన రు. 80 లక్షలకు రు 56 లక్షలు స్వచ్ఛంద సంస్థలకు 1979 డిసెంబరు నాటికి అందజేయడం జరిగింది

—— o ——

న్యూఢిల్లీ, జులై 13 1981ని వికలాంగుల సంవత్సరంగా నిర్వహించే కృషికి ఎక్కువ రాజ్యసమితికి భారత ప్రభుత్వం 10 వేల డాలర్లు విరాళంగా యివ్వాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది.

అగ్నిప్రమాదానికి దారితీసిన స్త్రీ ఆత్మహత్యయత్నం

[ఆంధ్రజ్యోతి ప్రతినిధి]

విజయవాడ, జులై 13 . ఇక్కడ సీతన్నపేటలో నేడు జరిగిన అగ్నిప్రమాదంలో 3 ఇళ్లు దగ్ధమైనాయి.

ఒక ఇంటిలో అద్దెకు ఉంటున్న స్త్రీ ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకోవటంతో ఈ ప్రమాదం జరిగినట్లు చెప్పబడుతోంది.

ఆ స్త్రీ ఒళ్లంతా కాలిపోయింది. ఎవరో ఇంటిలోని వారు మంటలను ఆర్పివేసి ఆమెను ఆస్పత్రికి తీసుకువెళ్లారు.

అగ్నిమాపకదళంవారు వెంటనే వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

అందుల చదువు సాధనంలో మార్పులు

న్యూఢిల్లీ, జులై 13 : అంధుల చదువుకు సంబంధించిన అక్షరమాల సాధనం మార్పు చేయబడింది. కొత్త క్రోడీకరణతో కథల పుస్తకం ప్రచురించబడింది. దీనిపై అభిప్రాయాలు తెలుసుకోవడంకోసం అంధుల సంస్థలకు పంపారు. కర్నాటక, హిందుస్థానీ సంగీత స్వరాలకు సంబంధించిన అక్షర మాల సాధనం కూడా దాదాపు సిద్ధంగానే వున్నది

గ్రామీణ ప్రాంతాలలో అంధులకు చదువు చెప్పే పథకాన్ని జాతీయ వికలాంగుల సంక్షేమ సంస్థ రూపొందించింది. వీరి కోసం ప్రాథమిక శోధనకు ఏర్పాట్లు జరిగాయి. బ్రెయిల్ బహూకరించిన ఆధునిక సాధనాలను ప్రదర్శనకోసం వినియోగిస్తారు.

బ్రిటిష్ ప్రభుత్వం 200 పౌండ్లవిలువ గల పుస్తకాలను బహూకరించింది.

ప్రభుత్వ సలహాదారులు తీసుకువెళ్లారు.

న్యాయమూర్తి శ్రీ భగవతి, హెచ్చరిక చట్టం ద్వారా మార్పురాక పోతే చట్టంమీద విప్లవం

పనాజి, జులై 13 . సాంఘిక, ఆర్థిక స్వేచ్ఛ రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను అనుగుణంగా ఉండాలని, తద్వారా కోట్లాది ప్రజలు స్వాతంత్ర్యాన్ని అనుభవించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. ఎన్. భగవతి నిన్న అన్నారు.

అఖిల భారత న్యాయశాస్త్ర పట్టభద్రుల సంఘం గోవా శాఖ ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

ఆయన మాట్లాడుతూ చట్టం ద్వారా విప్లవం తీసుకురాకపోతే చట్టానికి వ్యతిరేకంగా విప్లవం వస్తుందని ఆయన హెచ్చరిక చేశారు.

రాజ్యం మనకు వ్యతిరేకంగా దొరుకుతున్నదని, న్యాయవాద వృత్తి ఒక దాసోపదేశ సామాజిక హక్కులను కాపాడాలనీ, గిడ్డిమంది ఆస్తిపరుల హక్కులను కాదని ఆయన అన్నారు. న్యాయవాదులు పేదల పక్షం చేపట్టి వ్యవస్థను వాస్తవం చేయాలని ఆయన అన్నారు

న్యాయస్థానాలనేది అనుబంధితమైన వ్యవస్థ అని, అది కేవలం కొద్దిమంది హక్కులను మాత్రమే రక్షిస్తూ, జనబాహుళ్యపు హక్కులను రక్షించకపోతే అది భగ్నమై పోవచ్చునని కూడా ఆయన హెచ్చరిక చేశారు.

కర్నాటక మంత్రిపై అవినీతి ఆరోపణలు

[స్వకీయ విలేఖరి]

బెంగుళూరు, జులై 13 : కేంద్ర ప్రభుత్వ అదేశాన్ని ఉల్లంఘించి కర్నాటక ప్రభుత్వం 15 పిండి మిల్లులకు అక్రమంగా లైసెన్సులు మంజూరు చేసిందని నిన్న ఇక్కడ శాసన సభలో హోజీ మంత్రి ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు అయిన శ్రీ డి. బి. చంద్ర గౌడ విమర్శించారు.

లైసెన్సు పొందిన ప్రతి మిల్లరువద్ద రెండు లక్షల రూపాయల చొప్పున పౌర సరఫరాల మంత్రి పి. సి. ఎమ్. ఇబ్రహీం లంచం తీసుకున్నారని ఆయన ఆరోపించారు ఎంత్రి అవినీతి భర్యలపై దర్యాప్తు జరిపించాలని శ్రీ చంద్రగౌడ గట్టిగా కోరారు.

జనతా పార్టీ సభ్యుడు శ్రీ సుబ్బస్వామి మాట్లాడుతూ, ఈ లైసెన్సులను వెనుకబడిన ప్రాంతాలలోని సంస్థలకు ఇచ్చారని ఒక్కొక్కరికి ఎనిమిది లక్షల రూపాయల చొప్పున మొత్తం నుమారు కోటి రూపాయల రాయితీ లభించినదని, మంత్రి ప్రమేయం వున్న ఈ వ్యవహారంపై దర్యాప్తు జరగాలని కోరారు

సభలో చర్చ జరుగుతున్న సమయంలో పౌర సరఫరాల మంత్రి లేరు.

క్రీడా రంగం: హాల్ ఆఫ్ ఫేమ్ టెన్నిస్: విజయ్ ఫైనల్స్‌కు చేరిక

న్యూపోర్ట్, జులై 13 : ఇక్కడ జరుగుతున్న హాల్ ఆఫ్ ఫేమ్ టెన్నిస్ చాంపియన్‌షిప్ సెమీ ఫైనల్స్‌లో భారత క్రీడాకారుడు విజయ్ అమృతరాజ 7—6, 6—0 స్కోరుతో అమెరికాకు చెందిన జాన్ పాడ్రిని వోడించి ఫైనల్స్‌కు చేరుకున్నాడు.

విజయ్ అమృతరాజ 1976లో హాల్ ఆఫ్ ఫేమ్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నాడు.

విజయ్ అమృతరాజ ఎంతో నైపుణ్యంగా ఆడి పాడ్రిని వోడించాడు.

యూనివర్సల్ గెలుపు

మద్రాసు, జులై 13 : ఇక్కడ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న సిటల్ ట్రాఫీ ఫుట్ బాల్ టోర్నమెంటులో యూనివర్సల్ జట్టు 1—0 స్కోరుతో ఇంటర్‌గ్రేస్ కోచ్ జట్టుపై విజయం సాధించింది.

ఆట ద్వితీయార్థంలో 5 నిముషాల తరువాత యూనివర్సల్ జట్టు గోలు చేయగలిగింది.

సాయంత్రం జరిగిన ఆటలో స్టేట్ బ్యాంకి జట్టు 5—1 స్కోరుతో కార్పొరేషన్ అసోసియేట్స్ జట్టుపై విజయం సాధించింది.

మాంచెస్టర్‌లో 3వ రోజు ఆటకు అంతరాయం

మాంచెస్టర్, జులై 13 ఇంగ్లాండు—వెస్టిండీస్ జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న 3వ క్రికెట్ టెస్టు 3వ రోజు ఆటకు వర్షం వల్ల అంతరాయం కలిగింది.

రెండవ రోజు ఆట ముగిసే వేళకు వెస్టిండీస్ 7 వికెట్లు నష్టానికి 219 పరుగులు చేసింది. ఇంగ్లాండు తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగులకు ఆలవుట్ అయింది.

మాస్కోకు భారత్ ఒలి-ఫిక్ జట్టు పయనం

న్యూఢిల్లీ, జులై 13 : మాస్కో ఒలింపిక్ పోటీలలో పాల్గొనడానికి అథ్లెటిక్, రెజిలింగ్, బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్, బాస్కెట్ బాల్, మహిళల హాకీ, బాక్సింగ్ జట్లు శనివారం ఉదయం మాస్కో బయలుదేరి వెళ్లాయి

పురుషుల హాకీ జట్టు మాస్కోకు ఇదివరకే చేరుకున్నది.

—— o ——

టెలిఫోన్లకోసం 34 లక్షల దరఖాస్తులు

[స్వకీయ విలేఖరి]

బెంగుళూరు, జులై 13 : దేశంలో 20 లక్షల టెలిఫోన్లు కలవని, గత ఏడాదిలో కొత్తగా 1.4 లక్షల ఫోన్లు కొత్తగా ఏర్పాటయినవని, ఈ ఏడాదిలో దాదాపు 14 లక్షల కొత్త ఫోన్లు ఇవ్వబడతాయని టెలిఫోన్స్ జనరల్ మేనేజరు శ్రీ జె. డి. ఎ. జాన్ చెప్పారు.

నిన్న ఇక్కడ కర్నాటక వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాన్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో సుమారు 34 లక్షల పోస్టుకోసం దరఖాస్తులు వున్నవని,ఒక్క బొంబాయిలోనే లక్ష టెలిఫోన్ దరఖాస్తులు వున్నాయని అన్నారు

1983నాటికి ఈదరఖాస్తుల పేరుకు కొత్త ఫోన్లు ఏర్పాటు చేయాలని గట్టిగా కృషి చేస్తున్నామని కాని 83నాటికి ఏడు లక్షల ఫోన్లు మాత్రమే ఇవ్వడం సాధ్యపడవచ్చునని ఆయన తెలిపారు.

—— :o: ——

శ్రీరాముని పంచలోహ విగ్రహం: నలీసుల స్వాధీనం

మద్రాసు, జులై 13 : శ్రీరామచంద్రుని పంచలోహ విగ్రహాన్నికదాన్ని పెరంబూరు స్టేషన్‌లో నిన్న రైల్వే పోలీసులు ఒక ప్రయాణికుని నుండి స్వాధీనం చేసుకున్నారు. 21 అంగుళాల పొడవున్న ఆ విగ్రహం బరువు 10.5 కేజీలు వుంది.

బొంబాయి మెయిల్ నుండి దిగుతున్న ఆ ప్రయాణికుడు తన పెట్టెను అతిక్రమించి బోగీకు వెళ్తుండడంతో పోలీసులకు అనుమానం వచ్చింది. పెట్టెను సోదా చేయగా ఈ విగ్రహం బయటపడింది ప్రయాణికుడు అరెస్టు చేయబడ్డాడు.

గోహత్యా నిరోధం: పార్టీలకు శ్రీ వినోబాబావే విజ్ఞప్తి

వార్ధాగంజ, జులై 13 : వినోబాభావే తిరిగి గోహత్యా నిరోధాన్ని ఎక్కాణించారు ఈ విషయంలో రాజకీయ పార్టీలు తమిస్సిన వాగ్దానాన్ని పాటించాలని అయన కోరారు

నిన్న పవార్ ఆశ్రమంలో ఆరంభమయిన అఖిలభారత గోరక్ష సమ్మేళనానికి పంపిన సందేశంలో శ్రీ భావే ఈ విజ్ఞప్తి చేశారు

కేంద్ర మాజీ మంత్రి శ్రీగిల్జారీలాల్ నందా సమ్మేళనానికి అధ్యక్షత వహించారు. దేశం నలుమూలలనుండి ప్రతినిధులొచ్చారు

గో హత్యకు వ్యతిరేకంగాను, ఎద్దును చెంగల్, కేరళలకు గోవులు, ఎడ్లు ఎగుమతికి వ్యతిరేకంగాను ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని శ్రీ భావే తమ సందేశంలో పేర్కొన్నారు.

గతంలో ఈ విషయంలో గ్రామీణాంధ్ర, ఆవు సెర్పీ తనతోపాటు ఒంటరి పాదయాత్రగా నిరశనవ్రతం అవలంబించిన విషయం గుర్తు చేశారు.

ప్రభుత్వంలో మానవుడు అవిభాజ్యమైన అంతర్భాగం కనుక అతడు ప్రకృతిపరిణతి పొందేదిగా వుండాలి. వ్యవసాయం ప్రధానమైన భారతీయ సంస్కృతిలో ఈ ప్రాథమిక సత్యం అవాదింపబడింది అందువల్ల గోవు, గోవంశము నిరాదరణకు గురయింది

బొంబాయి మెయిల్ నుండి దిగుతున్న ఆ ప్రయాణికుడు తన పెట్టెను అతిక్రమించి పక్క బోగీకు వెళ్తుండడంతో పోలీసులకు అనుమానం వచ్చింది. పెట్టెను సోదా చేయగా ఈ విగ్రహం బయటపడింది ప్రయాణికుడు అరెస్టు చేయబడ్డాడు.

గో హత్యను నిరోధించే పరిమిత లక్ష్యం తాము 1976 ఏప్రిల్ లోనే 1978 సంవత్సరాలలోను నిరవధిక నిరాహార దీక్షలానాలని నిర్ణయించామని, రెండుసంవత్సరాలలోను ప్రభుత్వాలు ప్రతిపక్షాలు ఈ కోరికకు మద్దతునిస్తామని వాగ్దానం చేశారని అయన గుర్తు చేశారు

ఈ వాగ్దానాన్ని అన్ని పార్టీలు పాటిస్తాయని అయన నమ్మకం వ్యక్తం చేశారు.

హరిజన యువతి సాహసం

ఛాతర్‌పూర్, [సం పి] జులై 13 ఛాతర్‌పూర్ జిల్లాలోని పాలి గ్రామానికి చెందిన ఎద్దెనిమిదేళ్ల యువతి పారిపోయి యువతి అంతిమ శ్వాస విడిచేవరకు బందిపోటు దొంగలతో వీరోచితంగా పోరాడి ఉదంతం తెలియవచ్చింది

ఆమె ఒక బందిపోటు దొంగపై లంఘించి అతనితో పోరాడుతుండగా ముసుగులోని మరొక దొంగ తుపాకితో ఆమెను కాల్చి చంపినట్లు పోలీసువర్గాలవారు తెలిపారు

న్యూఢిల్లీ, జులై 13 : కర్నాటకలో విజయనగర్ ఉక్కు కర్మాగార స్థాపన త్వరలో ప్రారంభించబడుతుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి శనివారంనాడు కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ గుండూరావుకు హామీ యిచ్చారు.

శ్రీ గుండూరావు శనివారంనాడు ప్రధానితో సమావేశమై ఉక్కు కర్మాగారాన్ని గురించి చర్చించారు.

వేరుసెనగ నూనె దర పెరుగుదల: పామోలిన్‌కొరత

మద్రాసు, జులై 13 : గుజరాత్, ఖాండేష్, కర్నాటక, ఆంధ్ర మండలాలలో వర్షసమృద్ధి వ్యాపార వర్గాల్లో కొంత ఆశలు రేకెత్తించింది పర్షపాతాలు ఇలాగే సాగితే ఆర్జీవరునుండి ఆరంభమయే వేరుసెనగ సాగులో మామూలుకన్న ఎక్కువ దిగుబడి ఉండవచ్చు. అయితే తమిళనాడులో మాత్రం వానలు అన్నిచోట్ల సమంగా పడలేదు శీతాకాలం పంట విస్తృతంగా నాట్లు పడడానికి ఇంకా వానల ఎక్కువ వానలు అవసరం కేరళలో విస్తృతమైన వర్షాలు పొల్చాచి వేరుసెనగకు చాలా మంచిది. గత రెండేండ్లలో అనావృష్టివల్ల ఇది సరిగా పండలేదు

విడతీ స్థానాలకు రోజువారి వేరుసెనగ రాకడ 50- 60 టన్నులవరకు ఉంది. పక్కా ధరలు వారాంతానికి 80 కె. జీ. ల బస్తా రు. 395 నుండి రు 400 లకు పెరిగింది

స్థానిక వేరుసెనగ నూనె సోమవారం క్వింటాలు రు 1040 లు ఉంది. మంగళవారంనాడు రు 1035 ల ధరపలికి 133 టిన్నులు అమ్మకం జరిగింది తర్వాత రు 1040 ల ధరపలికి [పన్నులు విసిపో] ఇచ్చారు 29 క్వింటాలులు బొంగోలు చౌరు బుధవారంనాడు రు 1045 ల ధరపలికి కొనుగోలుదార్లు ముందువచ్చారు గాని విక్రయదారులు రు 1050 లు అడ్డుగున వ్యాపార వేవంతి ఒకగరేటు బుధవారం సాయంత్రం మాత్రం రు 1050ల ధరపలికి 114 క్వింటాలులు, గురువారం ఉదయం 57 క్వింటాలులు చేతులు మారింది తర్వాత ధర రు 1060 లకు పెరిగి 57 క్వింటాలులు చేతులు మారింది శుక్రవారంనాడు రు 1070 ల ధరపలికి 28 క్వింటాలుల అమ్మకం జరిగింది సోమ, శుక్రవారాల మధ్య వేరు సెనగనూనె ధర క్వింటాలుకు రు 30 లు పెరిగింది. బొంబాయి విపణిలో ధర పలుకుబడివల్ల రు 1080 ల ధరపలికి కూడా వ్యాపారం సాగవచ్చు. శనివారం మధ్యాహ్నం కక్కడి ధర రు 1080 లు ఉంది

పామోలిన్ ధర సోమవారం నాడు క్వింటాలు రు 1050 లతో ఆరంభమయి, వారం మధ్యకు రు 1090 లకు పెరిగి, ఆ తర్వాత వారాంతానికి రు 1080 లకు తగ్గిపోయింది. ఇదంతా విపణిలో సరుకు నిల్వలేని తనానికి సూచన.

మార్కెట్ ధరలు

కుంభకోణం, జులై 13 నల వారం మార్కెటుధరలు ఈ క్రింది విధంగావున్నాయి:

బియ్యం	
(సాధు) నెల్లూరు 75కె.జి	200—235
కొత్త	170—180
జయ క్వింటాలు రూ.	185—195
పిప్పి 75 కె.జి. రూ.	200—205
ఐ.ఆర్ 20 రూ.	165
ఆంధ్ర ముసారి రు.	215—245
చిల్లర	2.20—2.90
ఉప్పుడు బియ్యం	
పిప్పి 75 కెజి.	200—205
ఐ.ఆర్. 20 రు.	160—190
కార్.	160—165
చిల్లర రు.	2.10—2.80
పప్పుధాన్యాలు	
పెసర క్వింటా. రు.	118—120
తొవ్వ క్వింటా. రు.	120
రాగి 90 కె.జి. రు.	120—125
శనగలు క్వింటా. రు.	310—315
మినపప్పు క్వింటా. రు.	398—410
చిల్లరధర కిలో రు.	4 20
బబూపీ [క్వింటా]	330
కందులు క్వింటా. రు.	310 - 330
కందిపప్పు 90 కి.	345 485
చిల్లరధర కిలో రు.	4.80— 5 20
మినపగుళ్లు క్వింటా[విజయవాడ] రు	280—285
మినప్పప్పు 90 కెజి. రు.	300—348
చిల్లరధర కిలో రు.	4 00
పెసలు క్వింటాలో	360
పెసరపప్పు 90కి. రు.	390 - 440
చిల్లర ధర కిలో రు.	5.00
మిరప రాయలసీమ క్వింటాలు	
కొత్తది రు.	530— 620
పాత కొత్తది రు.	500—600
చిల్లరధర కె.జి. రు.	6 00—6.50
ధనియాలు [గుంటూరు] క్వింటా.	450—550
గుంటకల్లు రు.	430— 460
చిల్లరధర కిలో రు.	4.80—5 20
పెల్లగడ్డి క్వింటా. (పెద్దవి) రు.	240—250
చిన్నవి రు.	160—170
చిల్లరధర కిలో రు.	3.00— 3.60
చింతపండు క్వింటా.	
1979 ప్రత్యేక క్రేమ్టం	700— 750
1 వ రకం	650— 680
రెండవ రకం	600 - 620
మూడవ రకం	550— 570
నాణ్యతలేని రకం	450—500
1980 1 వ రకం	1000—1100
2 వ రకం	900—950
3 వ రకం	800—850
చిల్లరధర కె.జి.	7.00— 10.00
ఉల్లి క్వింటా. పెద్దవి రు.	460— 470
మొదటి రకం రు.	440 450
రెండవ రకం రు.	425 430
1 కిలో ధర రు	4.25— 4.75
కుంకుడు కాయలు క్వింటా.	
కొత్తవి 1వ రకం	620—630
2వ రకం	540— 550
1 కిలో రు	6.40
చింతపు క్వింటా. పేరం రు	340—350
తాటోర్ రు	250—260
చిల్లరధర కె. జి. రు.	6.00

ఇందరు హిందీ పండిత శిక్షణశాల అధ్యాపకులు నిరవధిక సమ్మె

పిఠాపురం, జులై 13 : ఇక్కడ హిందీ పండిత శిక్షణ అధ్యాపక సంఘం ఆధ్వర్యంలో 43 మంది అధ్యాపకులు నిరవధిక సమ్మె జరుపుతున్నారు.

2 దశాబ్దాలుగా తమ కోర్కెలను ఎన్నో ప్రయత్నాలు చేయటంజరిగింది. ప్రభుత్వం, యూనివర్శిటీ అధికారుల దృష్టికి కూడా తమ సమస్యలు చేరటం జరిగింది. యాజమాన్యం ప్రభుత్వ ఉత్తర్వులు పాటించకుండా కక్షసాధింపు చర్యకు పూనుకున్నారని, మరో మార్గం లేక ప్రత్యక్ష చర్యకు పూనుకొన్నట్లు ఈ సంఘం ప్రతినిధి చెప్పారు.

మొత్తం కళాశాలలో 70 మంది అధ్యాపకులు ఉన్నారని, వీరిలో కొందరు తరగతుల బోధనకు రాలేదని, కళాశాలకు అలవరోజున చర్చకులధ్యాపకులనుఆహ్వానించడంజరిగిందని, అయినా సంప్రదింపులకు రాకుండానే అధ్యాపకులు ప్రత్యక్ష చర్యకు దిగినట్లు ప్రిన్సిపాల్ శ్రీ డి. రామచంద్రశాస్త్రి చెప్పారు. [స్వ.వి.]

గిరిజన సంక్షేమ శాఖ

1/17 బ్రాడీపేట, గుంటూరు.

టెండరు నోటీసు నం టి 4/574/80 తేది 6—7—80.

గిరిజన విద్యార్థులకు దుస్తులు ఎగుమతి అయ్యేటట్లుగాను ఈ దిగువపేర్కొనిన వస్త్రాలు సరఫరా చేయుటకు సీలుచేసిన టెండర్లు తేది 21—7—80 సాయంత్రం 3 గంటల వరకు కొనబడుచున్నవి. చేరిన టెండర్లు తేది 21—7—80 సాయంత్రము 5 గంటలకు జిల్లా జాయింటు కలెక్టరు చాంబర్సునందు ఎవ్వరైనా గిరిజన సీలుచేసిన టెండర్లు చిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి, ఇంటినెం. 3—1—46. 1/17, బ్రాడీపేట, గుంటూరువారి కార్యాలయములో తీసుకొనబడును.

వ. నెం.	కావలసినవస్తువు	సుమారు విలువ	చెల్లింపవలసిన ధరావత్తు
		రూ. పై.	ర

డాక్టర్ కబుర్లు

కమ్యూనిటీ హెల్త్ డెలివరీ కార్పొరేషన్-2

గత వారం వ్యాసంలో సై అంశంపీడ; రదేశంలో ఆరోగ్య కార్యక్రమాలు విస్తరణ చేసి జాయింటు వెన్చర్లుగా ఉండాలనీ, అందులో సాంఘిక ప్రాథమిక ఆరోగ్య కార్యక్రమాలు ప్రయివేటు రంగంలో ఉండాలనీ, పెద్ద పెద్ద చికిత్సా కేంద్రాలూ, వైద్యకళాశాలలూ రీసెర్చి కేంద్రాలు పబ్లిక్ రంగంలో ఉండాలనీ తెలియజేశాను

ఏ దేశమయినా వారి ఆరోగ్య అంతటికీ వైద్య కార్యక్రమాలు పూరికే అందజేయు లేదు. ప్రతి కుటుంబంవారు వారి ఆర్థిక స్థోమతు ననుసరించి కొంత ధనం వారి ఆరోగ్య కార్యక్రమాలకోసం వెచ్చించవలసి ఉంటుంది

ఆ ధనాన్ని కమ్యూనిటీ హెల్త్ డెలివరీ కార్పొరేషన్ [కోహిడెక్] వసూలు చెయ్యకోవాలి ఈ కార్పొరేషన్లు ప్రయివేటు రంగంలో నిర్వహించబడాలి అని గత వారం వ్యాసంలోనే తెలియజేశాను

ప్రతి కోహిడెక్‌నీ సొసైటీ కాఆపరేటివ్ రిజిస్ట్రేషన్ లక్ట్ క్రింద రిజిస్టరు చేయవలసి ఉంటుంది. కొంతకాలం అయిన తర్వాత కొన్ని కోహిడెక్ ఫెడరేషన్ గురించి ఆలోచించవచ్చును.

ప్రతి వ్యక్తికీ అవసరం అయిన దాదాపు 90 శాతం ఆరోగ్య కార్యక్రమాలను, వారి వారి ఇండ్ల పక్కనే రిమోట్ సెంటర్ల ద్వారా లభించజేయవచ్చును. ప్రతి కుటుంబం వారి ఆరోగ్య సంబంధ రికార్డులని మినీ హెల్త్ సెంటర్లలో పొందుపరుచుట అవసరం. ఇంతవరకు పెద్ద ఆసుపత్రులలో కూడా సరి విధమైన రికార్డులను నిర్వహించుటం లేదు.

సెప్టెంబరు 1978వ సం. అల్మా ఆటాలో జరిగిన సమావేశంలో 2000 సం. నికల్లా ప్రపంచంలోని ప్రజలందరికీ ఆరోగ్యం అందజేయాలనే తీర్మానంలో మనదేశం కూడా సంతకం చేసిందనే విషయాన్ని గతంలో వ్రాసిన వ్యాసాలలో తెలియజేశాను.

కమిటీలలోను, కాన్ఫరెన్సులలోను గంటల నాళ్లలోను చర్చించటం ద్వారా మనం ఈ కార్యక్రమం నెరవేర్చలేము. ఈ కార్యక్రమాలను విజయవంతంగా నెరవేర్చాలంటే గట్టి సమాధానాలు ఆచరణ రూపంలో నిర్వహించబడవలసి ఉన్నది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్ వారి ప్రచురణలు, అంతర్జాతీయ పత్రికలలో ప్రాథమిక ఆరోగ్య కార్యక్రమాలను గురించి వ్రాసిన విషయాలను ఇక్కడ చర్చించటం అవసరం.

మిగతా వివరాలను వచ్చే వ్యాసంలో తెలియజేస్తాను.

- డాక్టర్ కె. వెంకటేశ్వరరావు.

అరణ్య కాండ

యామినీల పద్మనాభస్వామి

59వ సర్గ

భావో వుంగు తవాత్యర్థం
పాప పీడ పరేతః
విపస్తే భ్రాతరి ప్రాప్తం
వ చత్వం మానువాప్స్యసి 17

దుర్మార్గుడా! నీ దురుద్దేశం నాకర్థమయింది నా పిన పాపాలోచనతో ఉన్నావు. నీ అన్న చనిపోతే నీ కోరిక తీరుతుందనుకుంటున్నావు కాబోలు! నన్ను నువ్వు పొందడం అనేది కలలో వార్త.

సంకేతా దృశతేవ త్వం
రామం సమగు గచ్ఛసి
క్రోశంతం హి యథాత్యర్థం
నైవ సుభ్యావ వద్యసే 18

నువ్వు భరతునితో ఆలోచించుకుని నా భర్తకు అపకారం కలిగించే దురుద్దేశముతో వనలో వనవాసానికి వచ్చావు. నిజంగా నీ అన్నపై నీకు భయభక్తులు ఉంటే అవదలో పడి రక్షణకై ఆర్తస్వరముతో ఘోషిస్తూ ఉన్న అన్నను అడుకోవెందుకు?

రోషః ప్రచున్న చారిత్వం
వదర్థ మనుగచ్ఛసి
రాఘవ స్యాంతరే పాపః
తథైవ నాథి వద్యసే 19

మేకవన్నె పులివి నువ్వు తమ్ముడులాగా నటిస్తూన్న శత్రువు. నా కోసం వెంట వచ్చావు. ఎప్పుడు నా భర్త నన్ను విడివి ఉంటాడా? అని చూస్తున్నావు. అదును దొరికింది. నీ కోరిక తీరింది. కదలక మెదలక నిలుచున్నావు.

(సశేషం)

చిత్రపటం

14-7-1980 సోమవారం

శ్రీ సం 1902 ఆషాఢం—23

* మేషం — మేలు కోరే వారు యిల్లు చేరుతారు సలహాలు చెప్పగలరు అది పాటించితే, వ్యాపారంలో అనుకూలత గలదు మిత్ర సహాయమున్నది ఉద్యోగానుకూలత, హోదా గల దినం

* వృషభం — ఉద్యోగంలో అనుకూలత గలదు చాలమందికి ప్రమోషన్ లభించే అవకాశమున్నది భూములవలనా, యిండ్ల మూలాన మీకు ద్రవ్యాదాయం గలదు

* మిథునం — మీ ప్రయత్నాలు కొనసాగుతాయి మీరు కోరుకునే వస్త్రసేకరణ ద్రవ్యాదాయముంటుంది మీరు చేసే వ్యాపారంలో ఒడి దుడుకులు రాకుండా చూచుకోండి

* కర్కాటకం:— కళారంగ ఖ్యాతి, వస్త్రసేకరణకు అనుకూలం, గృహోదాయంగల అవకాశం, ఆరోగ్యం బాగుంటుంది ఈ దినమంతా

* సింహం:— లాభదాయకమైన దినం. ఆరోగ్యం బాగుంటుంది. వ్యాపారంలోనూ అనుకూలత గల దినం. ఉద్యోగంలో, వృత్తిలో కళారంగంలో మీ ఖ్యాతి అతిశయంగానే నిలబెట్టుకుంటారు.

* కన్య:— ఉద్యోగంలో చాలమందికి అనుకూలత సంభవం. ఆదాయం కూడా కలిసి రాగలదు. అందుబాటు భూముల మూలాన యిండ్ల వలన చెప్పదగిన దినం.

* తుల:— నూతన విషయాలు తెలిసికొంటారు. ఉద్యోగంలో చేసే ప్రయత్నాలు కూడా సాగి రాగల దినం. శుభ కార్యంలో బంధువుల మూలాన అనుకూలత గలదు.

* వృశ్చికం:— మిత్ర సహాయం, బంధు సహాయం అధికారుల వలన జరుగదగిన పనులు నెరవేరగల దినం. ఆరోగ్యంలో లోపం లేదు. కృషి చేసి, ధనార్జన చెయ్యదగిన దినం.

* ధనుస్సు:— భారీ వ్యాపారం సాగే హస్తమున్నది. జాయింటు వ్యాపారంలో యిబ్బందులు రాకుండా చూచుకోండి. సంఖ్యాంగా నెరవేర్చదగిన కార్యం సులభంగా క్రమముగా నెరవేరుతుంది.

* మకరం:— ఆరోగ్యలోపం కనిపిస్తుంది రాక పోకలలో ప్రమాదానుకూలత గలదు. కాని ప్రమాదం కూడ సంభవించే దినం. జంతు ప్రమాదముండగలదేమో! జాగ్రత్త.

* కుంభం:— ఉలోచనలు ఫలింపనున్నవి నూతన విషయాలు అనేకం తెలిసికోగలరు. ఉత్తరాల మూలాన అనేక విషయాలు తెలిసికోగలరు. బంధువులని గల్గిన చేత ద్రవ్యాదాయమున్నది.

* మీనం:— మీ తెలివి తేటలు రాణించవలసిన దినం. కృషి చేయండి. వృత్తి, ఉద్యోగాలలో కృషి రాణించే దినం. కళలు వృద్ధి కూడా లోనగి సాగగలరు. ఆరోగ్యలోపం లేదు.

విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

మనసినిమాలు



హీరోకు పోలీసుల పొగడ్తలు

(రు.10ల బహుమతిపొందినరచన)

మన సినిమాల్లో హీరోలు మంచి కొరకు దొంగతనం చేస్తే, పోలీస్ డిపార్ట్‌మెంట్ వాళ్లు మన హీరోల్ని అరెస్ట్ చేయాల్సింది పోనిచ్చి, పొగుడుతారు. కాని నిజ జీవితంలో మంచి కొరకు ఎవరైనా దొంగతనం చేస్తే, వారిని పోలీసులు అరెస్ట్ చేస్తారు. ఇదెక్కడి న్యాయం?

జె. ఎ. విజయకుమార్, అళ్లగడ్డ.

మా ఊరి సమస్య

[ఈ క్రింది మా ఊరి సమస్య పంపిన వారందరికీ ఒక నెలరోజులపాటు ఆంధ్ర పత్రిక పంపుతాము. పాఠకుల్ని బట్టి విజయవాడ—ఎడిషన్‌లో ఏదో ఒకటి పంపగలము. ఈ సమస్య పోస్టు కార్డులపై మాత్రము వ్రాసి పంపవలెను.]

కందుకూరు

మా గ్రామంలో గ్రంథాలయంలేదు ఒగ్గు దామోదరరెడ్డి, రామిరెడ్డి కుమారుడు, దేవుని గుడి బజారు, కందుకూరు, ఏయూ. వెంకూరు, నత్నల్లి, తాలూకా, [ఖమ్మం] 507164.

పాలమంగలం

జనాభా 3000 కాని, మా వూరికి ప్రయాణ సౌకర్యంలేదు. గ్రంథాలయం, పంచాయితీ సమితి కూడాలేవు.

కె. మునిరాజు, పాలమంగలంపోస్టు, వటమా నారాయణవరం, పుత్తూరుతాలూకా, [చిత్తూరు]

పాపులమిట్ట

కరెంటు, గ్రంథాలయంలేవు మావూరికి. డి. చెంచుకృష్ణయ్య, సుబ్బరామయ్య కుమారులు, పాపుల మిట్ట, కరిజాతపోస్టు, నూన్లూరుపేట తాలూకా [నెల్లూరు.]

తణుకు లైన్స్ క్లబ్ కార్యవర్గం

తణుకు, జూలై 13 : తణుకు లైన్స్ క్లబ్ కొత్త కార్యవర్గమునే పాస్టు డిస్ట్రిక్టు గవర్నరు శ్రీ జె. ఎ. జి. ర్. భాను ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్య అతిథిగా పి. వి. ఎస్.సాత్యాడు పాల్గొన్నారు. సభకు శ్రీ టి. రామబ్రహ్మం అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కంటిపూడి పాపారావు ఎం. ఎల్.ఎ.,కాంట్రాలపల్లి సుబ్బారావు, అజ్జరపు సుబ్బారావు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ యర్రాప్రగడ రాజ గోపాలరావుకు, ముఖ్య అతిథికి భాషులకు మెమెంటోలను బహూకరించారు.

కొత్త సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ వంటెద్దు సుబ్బారావు, కార్యదర్శిగా ఎం. ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు డా. పి. బ్రహ్మానందం, వి. ఎస్. ఆర్. శర్మ, సైన్సమల్ మెహతా, డైరెక్టర్లుగా శ్రీయుతులు చిట్టూరి వెంకటేశ్వరరావు, గుడిసెట్టి వీరస్వామి, ఇ. రాజారావు, సూరి లక్ష్మీరావు, బి. రామకృష్ణారావు,గమిని వెంకట సుబ్బారావు ఎన్నికైనారు.

మానవసేవ రోటరీ విజ్ఞప్తి

పెద్దాపురం, జూలై 13 :ఆరోగ్యపరిరక్షణ, మానవతా వికాసం, దారిద్ర్య నిర్మూలన రోటరీ క్లబ్‌లు చేపట్టాలని రోటరీ ఇంటర్ నేషనల్ డిస్ట్రిక్ట్ 315 మాజీ గవర్నరు శ్రీ జి. కామరాజు తెలియజేశారు.

అయన 1 వ తేదీన పెద్దాపురం ఆర్య వైశ్య సత్రంలో జరిగిన రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ పదవీ స్వీకారోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

నూతన ప్రెసిడెంట్ శ్రీ రామమోహనరావు నూతన కార్యవర్గాన్ని పరిచయం చేసి, రోటరీ క్లబ్‌కి నూతన భవన నిర్మాణాన్ని చేపట్ట దలచినట్లు తెలిపారు. డా. సి. ఎస్. రత్నరాజు,గవర్నరు [గూవర్నర్ ఎలెంక్టెడ్ శ్రీ డి. బంగారరాజు ప్రభృతులు ప్రసంగించారు.

కార్యదర్శి [శ్రీ టి. ఎస్. వి. సుబ్బారావు నివేదిక సమర్పించారు. ప్రముఖుల సందేశాలను శ్రీ అంబాలాజీ చదివారు.

నూతన కార్యదర్శి శ్రీ సి. వి. నారాయణరావు వందన సమర్పణ చేశారు.

రం క్రిందివారితో నూతన కార్యవర్గం ఏర్పాటయింది.

ప్రెసిడెంట్ : శ్రీ బప్పు రామమోహనరావు, వైస్ ప్రెసిడెంట్ : శ్రీ సి. ఎస్. నారాయణరావు, సెక్రెటరీ : శ్రీ సి. వి. నారాయణరావు, జాయింట్ సెక్రెటరీ : డా. ఎం.సురేష్,ట్రెజరర్ : శ్రీ కె.సి.హెచ్. వీరభద్రరావు, శ్రీ టి. శ్రీనివాసరావు, శ్రీ జి. ఎస్. వి. సుబ్బారావు, శ్రీ ఆంబాలాల్ జైన్, శ్రీ ఎం. ఎస్.సుబ్బారావు, శ్రీ మారే సుబ్బారావు.

పెద్దాపురం రోటరీ క్లబ్

కాకినాడ, జూలై 13 : పెద్దాపురం రోటరీ క్లబ్ సమావేశములో 1980—81 సంవత్సరానికి నూతన కార్య నిర్వాహకుల [illegible] శ్రీ [illegible] రామమోహనరావు అధ్యక్షుడు, శ్రీ సి. ఎల్. నారాయణ ఉపాధ్యక్షుడు, శ్రీ జి.వి.నారాయణరావు కార్యదర్శి, డా. ఎస్. సురేష్ సంయుక్త కార్యదర్శి, శ్రీ కె. సిహెచ్. వీరభద్రరావు కోశాధిపతి, మాజీ జిల్లా గవర్నరు శ్రీ జి. కామరాజు ముఖ్య అతిథిగావచ్చిన బలహీనవర్గాల ఉన్నతికి ప్రాజెక్టులు నిర్వహించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

పెద్దాపురం రోటరాక్టు క్లబ్‌కు శ్రీ కె. కోటేశ్వరరావు అధ్యక్షుడుగాను, శ్రీ బి. కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడుగాను, శ్రీ డి. సూరన్న కార్యదర్శిగాను, శ్రీ పి. డి. వి. వెంకటేశ్వరరావు సంయుక్త కార్యదర్శి గాను, శ్రీ టి. రమేష్ కోశాధిపతిగాను ఎన్నికయ్యారు. [స్వ. వి.]

లైన్స్ క్లబ్ చార్టర్ బహూకరణ

మధిర, జూలై 13 : మధిర జాలికోస్నత పాటశాలయందు లైన్స్ క్లబ్ సమావేశములో శ్రీ ఎస్. తిరుపతిరాజు చార్టరు ప్రజంటేషన్ చేశారు. క్లబ్ అధ్యక్షులు ఎస్. ఎం. తాలూకాదార్ ముఖ్యుల కార్యదర్శి అంబిన కె. జనార్దన్‌గారికి చేసినారు. సమావేశానికి శ్రీయుత డి. వి. కృష్ణ అధ్యక్షత వహించారు. శ్రీ తిరుపతిరాజు, ఆనంద్, ఎస్.వెంకటేశ్వరరావు ముఖ్యులు ప్రసంగించినారు. క్లబ్ కార్యదర్శి శ్రీ కోనా జనార్దన్ వందన సమర్పణ చేసినారు.

కొల్లూరి విజయం : అడుసుమిల్లి హర్షం

విజయవాడ, జూలై 13 : ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు విజయం పట్ల విజయవాడ సిటీ కాంగ్రెసు [ఐ] కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ అడుసుమిల్లి జయప్రకాశ్ హర్షం ప్రకటించారు.

శ్రీ కొల్లూరి విజయానికి తోడ్పడినవారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

జూపూడి విజయంపట్ల ఎం. డి. రామారావు హర్షం

విజయవాడ, జూలై 13 : శాసనమండలికి శ్రీ జూపూడి యజ్ఞనారాయణ తిరిగి ఎన్నికై నందుకు కృష్ణా జిల్లా భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు డాక్టర్ ఎం. డి. రామారావు హర్షం ప్రకటించారు.

శ్రీ జూపూడి విజయం అయన చేసిన సేవకు గౌరవమనీ, భారతీయ జనతాపార్టీ గర్వ కారణమనీ శ్రీ రామారావు పేర్కొన్నారు.

ఉత్తర వర్కాలు గ్రాడ్యుయేట్ల నియోజక వర్గం నుండి శాసనమండలికి ఎన్నికైన శ్రీ పి. వి. పంపతిరావును కూడా అయన అభినందించారు. కృష్ణా ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ఎన్నికైన శ్రీ కొల్లూరి కోటేశ్వరరావునుకూడా అయన అభినందించారు.

శ్రీ జూపూడి విజయం పట్ల భారతీయ తపాలా ఉద్యోగుల యూనియన్ పోస్టుమన్ అండ్ న్లావ తరగతి విజయవాడ డివిజినల్ బ్రాంచి అధ్యక్షుడు శ్రీ సిహెచ్. వి. సుబ్బయ్య, కార్యదర్శి శ్రీ ఎం. ఇస్మాయిల్, సహాయ కార్యదర్శులు శ్రీ ఎం.నాగేశ్వరరావు, శ్రీ పి.ఆదినారాయణ, నిర్మాణ కార్యదర్శి శ్రీ వై. జాన్ కోటయ్య, కోశాధికారి శ్రీ ఎస్. ఎస్. ఆర్. ఆచార్యులుహర్షం ప్రకటించారు.

కృష్ణాజిల్లాలో 158 తూకాలు కొలతల చట్టం ఉల్లంఘన కేసులు

బందరు, జూలై 13 : కృష్ణాజిల్లాలో తూనికలు—కొలతల చట్టంకు విరుద్ధంగా తప్పుడు కొలతలు తూకాల సామగ్రి వాడుతున్నందుకు జూన్ నెలలో 158 కేసులు పట్టుకుని, వీరి నుండి రు. 17170ల కాంపౌండింగ్ ఫీజులు వసూలు చేశామని, ముద్ర [సీలు]ల ద్వారా జిల్లాలో జూన్ నెలలో 38673 రూపాయలు కూడా వసూలు అయినట్లు ఈ శాఖ 'అసిస్టెంట్ కంట్రోలరు శ్రీ వి. సుబ్రహ్మణ్యం తెలిపారు. [స్వ. వి.]

చెరుకుపల్లిలో వాటరల ప్రదర్శన

చెరుకుపల్లి, జూలై 13 : గుంటూరు జిల్లా చెరుకుపల్లి, గ్రామంలోని 'పెద్దాపురి కళాప్రపంచ' ఆధ్వర్యంలో జూలై 6వ విజయవాడ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌వారు 'పరుగు కావాలి', 'వడ్ల గింజలో బియ్యపు గింజ' నాటికలను శ్రీ సి. రామమోహనరావు దర్శకత్వంలో ప్రదర్శించారు.

సర్వశ్రీ సి. రామమోహనరావు, నండూరి సుబ్బారావు, పి. పాండురంగారావు, ఎల్. సత్యనారాయణ, పరి కామేశ్వరరావు, ఎ. లింగరాజశర్మ, ఎం. వాసుదేవమూర్తి, ఎం. వీరభద్రరావు, కోటా సంబిరావు, శ్రీమతి వై. రాజకుమారి పై పాటికలలో నటించి ప్రేక్షకుల మెప్పు పొందారు.

గుంటూరులో కిల్లీ దుకాణాల మూసివేత

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, జూలై 12 : సిగరెట్ల, అమ్మకం విషయంలో బ్లాక్ మార్కెటింగ్ ఏ స్థాయిలో జరుగుతున్నదో గుర్తించకుండా కిల్లీ దుకాణాదారుల మీద అధికారులు కేసులు పెట్టినందుకు నిరసనగా గుంటూరు పట్టణంలోని కిల్లీ దుకాణాదారులు గురువారంనాడు తమ కొట్లను మూసివేశారు.

ఏనిలావాణి శీర్షిక క్రింద వెలువడిన వ్యాసంలో సమస్య తీవ్ర అసంతృప్తికి గురి చేసింది. 28—6—1980 నేటి ఆంధ్రపత్రిక దినపత్రిక శీర్షిక ప్రచురించబడిన "అడవాళ్లంటే అంతిందలు" వ్యాస సందర్భ మిక్కడా నిజి, పెట్టిలోకి సంబంధం పట్టుకైనా వారు రాలేదు. నిజంగా ప్రాథమ్య సంతరంగా శేషం. వివిధ రంగాలలో స్త్రీలు ఎలా అభివృద్ధి పొందుతున్నారో తెలియజేయుటకు బదులు సెటిపేణలను గురించి చర్చిత చ్యుతంగా వ్రాసింది.

కె. సత్యవతి,కె. మృత్యుంజయ కుమార్, తి కె. పాలెం,పుంగనూరు, [చిత్తూరు]

పోపిడికాక మరియేమిటి ?

అర్యా, ఇటీవల 1980—81వ సం.నకు గాను వృత్తి విద్యాశిక్షణ కొరకై ప్రకటన చేసి పున్నారు. రాష్ట్రంలో వృత్తి విద్య శిక్షణా సంస్థలు సుమారు 35 కంపు. వీటిలో ఏ ఏ కేంద్రములో ఏ ఏ ట్రేడులలో శిక్షణనిచ్చెదరో తెలుపలేదు. వీటి వివరములు తెలుసుకొనవలెనంటే 35 X 2=70 రూ. లు ఖర్చు చేసి దరఖాస్తు పారములు తెప్పించు కోవలసినదే. [ఉదా: బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్. ఈ ట్రేడ్‌కు శిక్షణ ఎక్కడ ఇచ్చెదరో ఎవ్వరికి తెలియదు. రాయల సీవులో ఏ సంస్థలోనూ ఈ ట్రేడ్ లేదు, 35 కేంద్రాల నుండి దరఖాస్తులు తెప్పించుతేనే ఎక్కడ వున్నది తెలియును.] 35 కేంద్రాల నుండి దరఖాస్తులు తెప్పించిన తరువాత ఒక్కొక్క ట్రేడ్‌కు ఒక దరఖాస్తు చెయవలయునట. 32 ట్రేడ్‌లు కలవు కావున రాష్ట్రంలోని వివిధ ఐటీ స్టిట్యూట్‌లనుండి తెప్పించిన దరఖాస్తులలో 32 ట్రేడ్‌కు 32 దరఖాస్తులు పంపాలి. ఎందుకనగా ఒకే సంస్థలో ఒకే ట్రేడ్‌కు దరఖాస్తు చేసే ప్రసక్తే తమకు నమ్మకం లేదు. కావున 32 X 2= 64 రూ. లు ఖర్చు చేయాలి. యిందులకు గాను మరలా అదనంగా అభ్యర్థి 32 టి.సి.లు,32 మార్కుల జాబితాలు, 32 పరివర్తనా సర్టిఫికేట్‌లు జతపర్చాలి. యిందుకు గాను అదనంగా రు. 30 లు ఖర్చు చేయాల్సి వస్తుంది. యిందే తతంగం యింకా చేసినా ప్రవేశం నమ్మకం లేదు.

కాన ప్రభుత్వం వారు అభ్యర్థుల ఖర్చు తగ్గించుటకు గాను ఈ దోపిడి పద్ధతిని రాష్ట్రంలోని ఏ ఏ కేంద్రాలలో ఏ ఏ ట్రేడ్‌లలో శిక్షణనిచ్చెదరో తెలుపు వున్నకాలి తయారు చేసి పంపి ఒక దరఖాస్తులోనే కనీసం 3 ట్రేడ్‌లకైనను ప్రవేశమునకు అభ్యర్థించు ఏర్పాటు చేసినచో అభ్యర్థులకు ఖర్చు తగ్గుతుంది.

సి. టి. రెడ్డి, ఇ. పిల్లిమూరు, కోవెలకుంట్ల తాలూకా, [కర్నూలు.]

అతిచక్కని బడ్జెట్

అర్యా, ఇటీవల బారం ఏ పాత్రం లేకుండా అనేక రాయితీలు కల్పించుచూ, కొన్ని కొన్ని ముఖ్య వస్తువుల పై ఎక్సయిజు సుంకంలేకుండా పూర్తి పేరు హోయింపు ఇస్తూ సామాన్యుని సంతోషపెట్టి, మధ్య తరగతి వారికి కొన్ని లాభాలు చేకూర్చి, పరిశ్రమలకి కూడా దెబ్బ లేకుండా కేంద్ర మంత్రి అతి చక్కని బడ్జెట్ పార్లమెంటులో ప్రవేశపెట్టారు.

ప్రభుత్వోద్యోగుల వారిని సంతోషం అభ్యర్థనలు చేసే విధముగా, ఇండిరాగాంధి తీర్చవలాలు, వాగ్దానాలు అనుకూలముగా అతి చక్కని బడ్జెట్ తయారు చేసిన కేంద్ర మంత్రి వెంకట్రామన్ మనమ్మాటికి అభినందనీయులు.

ప్రభుత్వం వారు ఎక్సయిజు సుంకములు పూర్తి మినహాయింపులిచ్చిన, సైకిళ్ళు, కుట్టు మిషన్లు, మందులు, మొ. వస్తువులు తయారు చేయువారు లేదా పెంచకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకున్న లోజుల మాత్రమే ప్రజలకు ఈ బడ్జెట్ విలువ తెలుస్తుందని నమని చెప్పున్నాను.

బొబ్బిలి బంగారయ్య, ఆరీపేడు, —534235.

ఎరువుల ధరలు—

అర్యా! వ్యవసాయ వ్యయం పెరిగిపోవటం, ఉత్పత్తులకు గిట్టుబాటుధరలు లభ్యంకాకపోవటం, తరచు సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతాంగం తీవ్ర సంక్షోభానికి గురియై వున్న తరుణంలో కేంద్రం ఎరువుల ధరలను విపరీతంగా పెంచి, రైతాంగాన్ని ఆర్థికంగా మరింత కృంగదీసే చర్యకు పాల్పడటం ఏవిధంగానూ సమర్థనీయంకాదు.

భవిష్యత్తులో ఎరువుల కొరత ఏర్పడే ప్రమాదాన్ని గూర్చి పార్లమెంటులో వ్యవసాయశాఖ మంత్రి శ్రీ రావూలీశేంద్రసింగ్ చేసిన ప్రకటన ప్రభావం అప్పుడే ఎరువుల మార్కెట్‌లో వ్యక్తమవుతుంది.

ధరల విషయంలో ప్రభుత్వం వెంటనే అభిప్రాయపై నిర్ణయం చేయక పోవటంతో, మార్కెట్‌లో అవినీతికి అవకాశం ఏర్పడింది. వ్యవసాయ కార్యక్రమాలు ముమ్మరంగా ప్రారంభ మధ్యే సమయానికి మార్కెట్‌లో ఎరువులు మాయమై, బ్లాక్ మార్కెట్ పెరిగిపోగలదేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

గంధాయతి సర్పంచులు ద్వారా ప్రతి సంవత్సరమూ ఎరువుల రాయితీ పథకం అమలు చేస్తున్నారు. ఎరువుల అనేక వస్తువులలో ఇంతవరకు మంజూరీ చేయలేదు

ఎరువుల ధరలు పెరుగుదల భారం నుండి రైతులను ఆదుకునేదానికి, పెరిగిన పెట్టుబడికి సబ్సిడీ మంజూరీ చేయాలి.

ధాన్యం మద్దతు ధర క్వింటాల్ 1క్ రూ. 125 లుగా నిర్ణయించాలి.

వ్యవసాయాన, హార్టికల్చరింగ్, ఫెడరేషన్, ఎ. పి. అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ గోడౌన్లలో నిల్వవున్న వాతి ఎరువులు, వివిధ ధరలకు బహిరంగ రూపంలో సంపేటి చేయాలి.

పర్మిటులు లభించక నిల్వలకు పాల్పడకుండా, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్మకాలు జరిగేట్టు చర్యలు తీసుకోవాలి.

వెల్లంకి చంద్రపాల్, మానిపూడి,తెనాలి తాలూకా [గుంటూరు]

చిత్రసమీక్ష

సూపర్ మేన

ఎన్. టి. ఆర్. నటన, వేటూరి సౌందర్యం, చక్రవర్తి సంగీతం, మధుసూదనరావు దర్శకత్వం, ప్రసాద్ పోటోగ్రఫీ ఇవన్నీ కలసి రూపొందిన సూపర్‌మేన్ యువతరాన్ని పరవశింపజేస్తాయి.

లక్ష్మీపద్మ, ప్రొడక్షన్స్ పతాకం క్రింద ఆర్. గోపాల్ రంగంల్లో నిర్మించిన సూపర్ మేన్ చిత్రంలో కథ యిది. ముగ్గురు దుండగులు హనుమజ్జయంతినాడు రాజా తండ్రిని, తల్లిని, పూజారిని దారుణంగా బాధించి వారి ఆభరణాలతో పరారీ అవుతారు. పూజారి భార్య అలన పొలంలో పరిగి పెద్దవాడయిన రాజాకు హనుమంతులవారి ఆశీస్సులు లభిస్తాయి. దానితో అనుకున్నప్పుడు రాజాకు దివ్య శక్తులు వస్తాయి. ఆకాశంలో ఆవరిలా ఎగిరిపోతాడు. కాలకూట విషం కూడా అతడ్ని ఏమీ చేయలేదు రాజా, అంగారయ్యతో కలసి మెట్టకాయలను నిర్వహిస్తుంటాడు అంగారయ్య కుమార్తె జయ రాజాను ప్రేమిస్తుంది తన చెల్లెలు గీత [పూజారి కుమార్తె] పెండ్లి కోసం గనులలో తన వాటాను వదకట్టాలని యివ్వటానికి సిద్ధపడిన రాజా మోసపోతాడు తనను మోసం చేసిన వ్యక్తిని వెంటాడుతూ హాంగ్‌కాంగ్ వెడతాడు

సూపర్‌మేన్ రాజాగా ఎన్ టి ఆర్ నటన, జయప్రదలో కలిసి ఆయన వేసిన స్టెప్స్ చేసిన అభినయం యువతను ఉర్రూతలూగిస్తాయి. అదే విధంగా జయగా జయప్రద తన అందచందాలతో ప్రేక్షకులను సమ్మోహితుల్ని చేస్తుంది. జయమాలిని ఈ చిత్రంలో పూర్తి పాత్ర [వాంప్] ధరించింది. గీత, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, త్యాగరాజు, చక్రపాణి, పండరీబాయి, కాంతారావు ఇతర ముఖ్య పాత్రలను పోషించారు. చక్రవర్తి సంగీతం సమకూర్చిన పాటలలో సుశీల, బాలసుబ్రహ్మణ్యం పాడిన వేటూరి గీతాలు 'ఆదిగదిగదిగదిగో' అట్టా సూడమాక నన్ను సంపమాక'—పాట 'అతను చినుకు చితుకనేనంటే చూపు చురకనేనంటే' పాట, 'పెళ్ళాని కొగిట పుత్తుకు పోయేవరలో నింత చుప్పుడు' పాట జనరంజకమవుతాయి. ఆచార్య ఆత్రేయ వ్రాసిన సంభాషణలు చిత్రం విసుపొంగుగా ఉంది.

కెమెరా దర్శకుడు ప్రసాద్ 'హాంగ్‌కాంగ్' దృశ్యాలను, పాటల సన్నివేశాలను చక్కగా చిత్రీకరించారు. బ్యాంకాక్ గార్డెన్స్‌లో దృశ్యాలు కుర్రకారులకు తాగ నమ్మలాయి హాట్నెస్ టు సెన్సేషన్స్. ఆచార్య ఆత్రేయ. మాటలు వ్రాశారు.

దర్శకుడు మధుసూదనరావు చిత్రంలో మిస్కీ మసాలా అంతా పెట్టారు. సూపర్‌మేన్ ఆంధ్రలో అల్లుపూర్ణా వారి ద్వారా యాత్ర చేస్తున్నాడు.

— వి. ఆర్.

వార్తా కదంబం

గొడ్డలిపెట్టు

అయ్యా, ఈ సంవత్సరము ఎస్.యస్.సి. పరీక్షా ఫలితాలు విద్యార్థులను నిరుత్సాహపరిచినవి. తెలుగు ప్రశ్నా పత్రములలో కొన్ని ప్రశ్నలు సిలబస్‌కు అనుగుణంగ లేదు. విద్యార్థులు వ్రాయవలసినవి వారి వూహకు అందనిది. హిందీ ప్రశ్న పత్రము మాదిరిపత్రములకు భిన్నముగా వుండినది. సైన్సు ప్రశ్నా పత్రము కూడా మన విద్యార్థుల స్థాయికి మించినట్లుగా వుండినది. అందువలన చాలమంది విద్యార్థులు పరీక్షలు తప్పుటకు అవకాశము కలిగినది. ఇది వారి భవిష్యత్తునకు గొడ్డలిపెట్టు. ఈ విషయములను పాలకులతో పరిశీలించి తప్పిపోయిన విద్యార్థులకు దోహదకారి కాగల చర్యలను ప్రభుత్వము వారు తీసికొనగలరని ఆశిస్తున్నాను.

ఎం. మహేష్, మధ్యపతివారి అగ్రహారం, నెల్లూరు.

అనవసర విమర్శ

అర్యా 21—6—80 "జోహారులు" అనే శీర్షిక క్రింద వెలువడిన రాజ్యలక్ష్మిగారి లేఖను చదివినాచ్చుకున్నాను.

ఆర్. టి. సి. కండక్టర్ల గురించి లేఖకురాలు వ్రాసినది ఏ కొద్దిమందికో వర్తించును. కాని చాల మందికి వర్తించదు. ప్రయాణికులలో కొంతమంది అరటిక్కెట్టు తీసికొనవలసి వచ్చినవారికి కూడా తక్కువ సంవత్సరాలు చెప్పి టిక్కెట్టు తీసుకోరు. ఆలాగే 15 సంవత్సరాలు వచ్చినవారు 10 సంవత్సరాలు అని చెప్పి అరటిక్కెటు తీసుకుంటారు. కొంతమంది టిక్కెటు తీసుకోకుండా లోపలికి వెళ్ళారు. వారి వలన తనిఖీ అధికారి తనిఖీ చేయగా కండక్టరు మీద కేసు వ్రాయబడుచున్నది. అదేవారిసీటు ఖాళీగా ఉంటే పురుషులు కూర్చుంటారే తప్ప ఆడవాళ్ల సీట్లు ఆడవారికే కేటాయించబడియుండవు. దానికి తోడుగా కండక్టరు పురుషులను లేవుతారు. ఆడవారికి డ్రయివరు నాన్‌స్టేజిలో కూడ దిగటానికి, ఎక్కుటకు అవుతారు. రూలు ప్రకారము ఎవరి టిక్కెట్టువారే తీసుకొనవలసివచ్చిన 4 గురు

అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ కార్యాలయం,
మెహబూబ్ నగర్

ఏ. 164/78—79. తే. 10—7—1980

టెండరు నోటీసు

ఈ క్రింది పనులనుగోరుచున్నది ఆంధ్రప్రదేశ్ పి.డబ్ల్యు.డి. ఆర్ అండ్ బి., మరియు నిజామ్ వి, జిల్లాపరిషత్తులు, మరియు మునిసిపాలిటీలయందు రిజిస్టరైన కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండరు తేది: 23—7—80 సా. 4 గం. వరకు అందిన నెడల, ఆదేరోజు సా. 4.30 గంటలకు టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధులసమక్షంలో తెరువబడును.

పనుల ఏనోటీసు నం.	పేరు	కాంట్రాక్టు పాయింట్	ధరావత్తు సొమ్ము 2½%	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు (తిరిగి ఇవ్వబడదు)	పని పూర్తికి గడువు	కాంట్రాక్టు స్వభావం
1.	మెహబూబ్ నగర్ మార్కెట్ యార్డు వద్ద పరుగు దొడ్డు నిర్మాణం.	రు. 33000	రు. 495	రు. 10	4 నెలలు	టి—2

1. టెండరు డాక్యుమెంట్లకొరకై పంపు దరఖాస్తులలోపాటుగా పై పేర్కొనిన ఖరీదును, లేదా 21—7—80 నాటివరకు అందుకొనబడును. టెండరు డాక్యుమెంట్లు ఖరీదు ఎట్టి పరిస్థితులలోనూ తిరిగి ఇవ్వబడదు.
2. టెండరు డాక్యుమెంట్లకొరకై పంపు దరఖాస్తులలోపాటు ఈ క్రింది సమాచారమును పంపవలెను.
   1. పి. డబ్ల్యు. డి., లేదా ఇతర్ల పరిషత్తులు మరియు మునిసిపాలిటీలయందు తగిన తరగతిలో రిజిస్టరైన కాపీ.
   2. గత 3 యేండ్ల కాలంలో నిర్వహించబడి యుండిన ఇన్వాయిస్ లేదా ఆ పని లేదా పనులకు సంబంధించి పర్చేజ్ చేయబడిన బాబితా.
   3. టెండరు డాక్యుమెంట్లు రు. 10 వంతున తేది 23—7—80 నుండి 24.7.80 వరకు ఈ క్రింది పంతకందారుని కార్యాలయంలో పనిచేయు వేళలయందు లభించును.
   4. ధరావత్తు సొమ్మును ఈ కార్యాలయంలో రొఖంగా డిపాజిట్ చేయు టెను.
   5. టెండరునకు తగిన ఇన్‌కంటాక్సు అధికారియందు పొందిన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును జతపర్చు టెను.
   6. అసంపూర్తి టెండరు పరిశీలించబడదు.
   7. ఏ కారణం తెలుపకనే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారం చైర్మన్, అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, మహబూబ్‌నగర్ వారి కలదియున్నారు.

(సం) కె విశ్వనాథం (సం) పి వెంకటరావు రెడ్డి B.A.LL B.,
సెక్రటరీ, చైర్మన్,
మార్కెట్ కమిటీ, మహబూబ్‌నగర్. మార్కెట్ కమిటీ, మహబూబ్‌నగర్.

గమనిక—సిమెంటు మరియు స్టీలును సేకరించుటకు కాంట్రాక్టరుగా తమ స్వంత ఏర్పాటు లేనట్లయితే ఒకవేళ కాంట్రాక్టరు యొక్క ప్రకారం సప్లయి చేసినపుడు మార్కెట్ కమిటీ కొరకు లంపేసి ఖచ్చితమైన ఎఖరీదు ప్రకారం బిల్లులందింపబడుతుంది.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్
రీజియల్ మేనేజర్ వారి కార్యాలయము,
కరీంనగర్

టెండరు నోటీసు

వివిధ దుకాణములు స్నాంటములు ఎళ్లదు. బూం, పేడా... కూల్ డ్రింకుల దుకాణం, బోయిలు కిళ్లీ షాపు, బుక్‌స్టాలు, కాన్టీనులు స్టాలులను వేలంపాటలో అల్లాడ, పైరు, మరియు దొర్లాందు ఎలిగేటు పెద్దపల్లి వద్ద నీట సరఫరా, విద్యుత్ శక్తి మరియు డ్రైనేజి సదుపాయములతో ఎన్నో ఆధునిక బస్ స్టేషనును నిర్మించి ఉన్నది.

గుర్తుకు ఇచ్చిన లేదీలలోపల మూడు యేండ్ల కాలంనకు గుర్తుకు అద్దెపాటై ఉత్తరించు కొన్ని స్టాలులను ఈ క్రింది జాబితాలో యివ్వబడినవి. ఈ స్టాలులు: డివిజనల్ మేనేజర్, రంగల్, డివిజనల్ మేనేజర్, కరీంనగర్ వారి అధికార పరిధిలందు వున్నవి. ఉత్తర ప్రత్యుత్తరాలకై వారి చిరునామా ఈ క్రింద యివ్వబడింది.

(1) డివిజనల్ మేనేజర్, వరంగల్, హనుమకొండ, కొత్త బస్ స్టేషన్ కాంప్లెక్స్, వరంగల్,
(2) డివిజనల్ మేనేజర్, కరీంనగర్, న్యూ బస్ స్టేషన్ కాంప్లెక్స్, కరీంనగర్.

వరుస నెం.	డివిజన్ పేరు	డిపో పేరు	కాంట్రాక్టు స్థలము	స్టాలు నెం. స్టాలు స్వభావం	ధరావత్తు సొమ్ము రు.
1.	వరంగల్	ఖమ్మం	తల్లాడ	కేంటీన్	5,000
2.	డిటో	డిటో	డిటో	కిళ్లీషాపు స్టాల్ నం. 1	2,000
3.	డిటో	డిటో	డిటో	సోడా & కూల్ డ్రింక్స్ నం. 2	2,000
4.	డిటో	డిటో	డిటో	బుక్‌స్టాల్ నం. 3	1,000
5.	డిటో	డిటో	డిటో	పళ్లదుకాణం నం. 4	3,000
6.	డిటో	పొత్తగూడెం	ఎల్లందు	క్యాంటీన్	5,000
7.	డిటో	డిటో	డిటో	కిళ్లీషాపు నెం. 1	2,000
8.	డిటో	డిటో	డిటో	సోడా & కూల్ డ్రింక్స్ నం. 2	2,000
9.	డిటో	డిటో	డిటో	బుక్‌స్టాల్ నం. 3	1,000
10.	డిటో	డిటో	డిటో	పళ్లదుకాణం నం. 4	3,000
11.	డిటో	డిటో	వైరా	క్యాంటీన్	5,000
12.	డిటో	డిటో	డిటో	కిళ్లీషాపు నం. 1	2,000
13.	డిటో	డిటో	డిటో	సోడా కూల్ డ్రింక్స్ నం. 2	2,000
14.	డిటో	డిటో	డిటో	బుక్‌స్టాల్ నం. 3	1,000
15.	డిటో	డిటో	డిటో	పళ్లదుకాణం నం. 4	3,000
16.	డిటో	డిటో	డిటో	పప్పులు & జనరల్ నం. 5	2,000
17.	డిటో	డిటో	డిటో	బస్టాండు నం. 6	2,000
18.	కరీంనగర్	గోదావరి ఖని	పెద్దపల్లి	క్యాంటీన్	5,000
19.	డిటో	డిటో	డిటో	పళ్లదుకాణం	3,000
20.	డిటో	డిటో	డిటో	బుక్‌స్టాల్	1,000
21.	డిటో	డిటో	డిటో	కిళ్లీషాపు	2,000

రూ. 5 (అరవై అయిదు రూపాయలు మాత్రం) చెల్లించి ఇందుకు డివిజనల్ మేనేజర్ కార్యాలయములందు ఏ పని దినమునైనా టెండరు ఫారములు పొందవచ్చును. టెండర్లను ఇందులకు సంబంధించిన మేనేజర్లకు 1980 జూలై 28 తేదీనాడు మధ్యాహ్నం 2 గం. లకు ముందుగా చేరునట్లు పంపవలెను. టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3 గం. లకు హాజరైన కాంట్రాక్టర్లు లేదా వారి ప్రతినిధుల సమక్షములో తెరువబడును.

(సం) టి. జి. రామచంద్రన్
రీజియల్ మేనేజర్,
కరీంనగర్.

DIPR No 564/C5/Advt/80

అసమ్మతి వర్గానికి అధిష్ఠాన వర్గం సూచన

రాష్ట్ర నాయకత్వం మార్పు సమస్య ప్రధాని నిర్ణయానికి వదిలివేత

న్యూఢిల్లీ, జూలై 13 : ఆంధ్రప్రదేశ్‌లో నాయకత్వం మార్పు విషయమై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి నివేదిస్తామని సమయంలో తగు నిర్ణయం తీసుకొనేందుకు నేలుగా వ్యవహారాలను అమెకు వదిలిపెట్టవలసిందిగా ఆంధ్ర కాంగ్రెస్ [ఐ] అసమ్మతి వర్గీయులకు సూచించడం జరిగినట్లు ఇక్కడ తెలియుచున్నది.

ముగ్గురుముఖ్యులు [డాక్టర్ చెన్నారెడ్డి] మాట్లాడుతూ ఇందిరా వారాలు ఇస్తామని ఎల్లప్పుడూ తెలియజేస్తూ ఉండటం అసమ్మతి వర్గీయులు ఉధృతంగా ఉద్యమం సాగించినప్పటికీ, పార్టీ కేంద్ర నాయకత్వం అధ్యక్షులు ఇందిరా నేతృత్వంలో ఎన్నికలు జరిపించినప్పటికీ, అర్ధరాత్రి దాటిన సమయానికి కూడా కాస్త అభిప్రాయపడుతున్నారు.

ముందట డాక్టర్ చెన్నారెడ్డితో మాట్లాడకుండా శ్రీమతి గాంధి ఎలాంటి నిర్ణయం తీసుకోబోరని కూడా తెలుస్తోంది.

అమెకు రాష్ట్రంలో పరిస్థితి పూర్తిగా తెలుసునని సమస్యలపై అమె అవగాహనలు ఏ మనుషులో వున్నారని చెప్పబడుతోంది.

ఆంధ్ర వ్యవహారాలపై చర్చకు తాంధ్రంగా కాంగ్రెస్ [ఐ] పార్లమెంటరీబోర్డు సమావేశం ఏదీ ఏర్పాటు చేయనప్పటికీ, బోర్డు సభ్యులు కొందరు ఇష్టాగోష్ఠిగా రాష్ట్ర రాజకీయ పరిస్థితిపై చర్చించారు.

శ్రీమతి గాంధి ఇప్పుడు పరిస్థితిని తన మనసుకు పట్టించుకొని, ఈ పరిణామాల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

ఉభయ పక్షాలుకూడా సమన్వయంగురించి కేంద్ర నాయకత్వానికి పూర్తిగా విడమరచి చెప్పినందువల్ల, పార్టీ నాయకులు ఇంకా తెలుసుకోవాల్సినదేమీలేనందున, ఆంధ్ర ప్రదేశ్ పరిశీలకుని పంపే అవకాశం ఇప్పుడు లేనే పుచ్చబడింది.

ముఖ్యమంత్రి గుంటూరు కార్యక్రమం వాయిదా

గుంటూరుజిల్లా ఎం.ఎల్.ఏల వైఖరుల వివరణ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, జూలై 13. గుంటూరు జిల్లాలో మొత్తమున 19 మంది ఎం. ఎల్. ఎలు ఉన్నారు. వీరిలో శ్రీ కొరటాల సత్యనారాయణ, ఈపూడి సుబ్బారావు ప్రతిపక్షం వారు. మిగిలిన వారిలో సర్వశ్రీ బి. వేదాంతరావు, కె. రోశయ్య, టి. అప్పిరెడ్డి రావు, కాసు కృష్ణారెడ్డి, లక్ష్మీ నారాయణ రెడ్డి [పత్రికాసాదు], నారపరెడ్డి [మూవర్] డాక్టర్ చెన్నారెడ్డికి మద్దతుగా ఉన్నట్లు యిక్కడి కాంగ్రెస్ [ఐ] ఉన్నత వర్గాలు తెలిపారం మధ్యాహ్నం పేర్కొన్నాయి. శ్రీమతి డి. ఇందిర, శ్రీ రామస్వామి తటస్థంగా ఉన్నట్లు, ఇదే వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ సమాచారం ధృవీకరణ కొరకు ఎందరో ఏదురు చూస్తున్నారు. మిగిలిన తొమ్మిది మంది అసమ్మతి వర్గం వారని గట్టిగా చెబుతున్నారు.

ఇది ఇలా ఉండగా డాక్టర్ చెన్నారెడ్డి జూలై 15న గుంటూరు వచ్చి కృష్ణా బ్యారేజి నుంచి గుంటూరు మంచి నీరు సప్లయి చేసే పథకానికి రూపాయల పదవానికి శంకుస్థాపన చెయ్యవలసి ఉన్నది. కాని ఈ కార్యక్రమం వాయిదా పడ్డట్టు అధికార వర్గాలు పేర్కొన్నాయి అన్నీ సవ్యంగా ఉంటే ఆగస్టు రెండవతేదీన డాక్టర్ చెన్నారెడ్డి ఈప్రాజెక్టుకు యిక్కడకంకుస్థాపనచెయ్యవచ్చునంటున్నారు.

ఇది ఇలా ఉండగా శ్రీ అంజయ్యకు అతి సన్నిహితులైన గుంటూరు—2 ఎం. ఎల్. ఎ. శ్రీ జి. అంజనేయులకు శనివారంనాడు హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

అస్సాం గవర్నర్‌గా సరీన్

న్యూఢిల్లీ, జూలై 13 : శ్రీ సిహెచ్. సి. సరీన్‌ను అస్సాం గవర్నరుగా నియమించబడుతున్నట్లు తెలియవచ్చింది. శ్రీ సరీన్ ప్రస్తుతం గవర్నర్ శ్రీ ఎస్. పి. సింగ్‌కు ప్రధాన సలహాదారుగా ఉన్నారు.

ఇది ఇలా ఉండగా నేడు అస్సాం బయలుదేరి వెళుతూ కాంగ్రెస్ [ఐ] ప్రధాన కార్యదర్శి శ్రీ శ్యామసుందర్ పిత్రోడా విద్యా శాఖామంత్రి శ్రీ శైలసింగ్‌ను కలుసుకున్నారు.

గౌహతిలో జరిగే ఈశాన్య ప్రాంతం కాంగ్రెస్ [ఐ] కమిటీ సమావేశానికి శ్రీ పిత్రోడా హాజరవుతారు.

బ్రిటన్‌లో రంగు జాతులపై మళ్ళీ ఇనాక్ పోవెల్ విద్వేష ప్రకటనలు

లండన్, జూలై 13 : ఒక వంక బ్రిటిష్ రోయాంగ మంత్రి విలియం వైట్‌లా, జాతి సంబంధమైన అల్ప సంఖ్యాక వర్గాల వారు "బ్రిటన్‌లో భాగం బ్రిటన్ భవిష్యం అంతర్భాగం" అయిన వారని హామీ ఇవ్వటానికి ప్రయత్నం చేస్తూ ఉండగానే, బ్రిటన్‌లో రంగు జాతి వారు ఉండటాన్ని తీవ్రంగా వ్యతిరేకించే యూనియనిస్టు ఆల్స్టర్ ఎం.పి. శ్రీ ఇనాక్ పోవెల్, మొన్న రాత్రి ఒక ప్రసంగం సందర్భంలో మళ్లీ విరుచుకుకొని పడ్డారు.

మూడు ప్రాంతీయ సంఘాల అధ్యక్షుల విజ్ఞప్తి

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల శీఘ్రతర అభివృద్ధికి కేంద్రం నిధులు

న్యూఢిల్లీ, జూలై 13 : రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల శీఘ్రతరాభివృద్ధికోసం కేంద్ర నిధులను విడుదల చేయవలసిందిగా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని మూడు ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు, నిన్నటికిక్కడ కేంద్ర ప్రణాళిక సంఘాన్ని కలుసుకొన్న సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

1979—84 మధ్య కాలానికి రు. 200 కోట్ల సమకూర్చవలసిందని, రాష్ట్ర ప్రభుత్వం యిదివరకే అభ్యర్థన చేసి ఉన్నది.

కృష్ణానుంచి మిగులు నీరు రాయలసీమకు, గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు సరఫరాచేసే కూడా నిధులు సమకూర్చాలని వారు కేంద్ర మంత్రికి విన్నవించారు. రాయలసీమలో సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటుకు కూడా నిధుల కోసం వారు అభ్యర్థించారు. కాకినాడలో నాగార్జున ఎరువుల కర్మాగారానికీ, విశాఖలో ఉక్కు కర్మాగారానికి కూడా తగిన నిధులు విడుదలకు వారు విజ్ఞప్తి చేశారు.

వుణుగూరు [ఖమ్మం జిల్లా]లోనూ, రామగుండం లోనూ, సూపర్ థర్మల్ కేంద్రాలూ, వుంగగిరిలో పైర్ల ఫ్యాక్టరీ గురించి కూడా చర్చలలో ప్రస్తావన వచ్చింది.

రేణిగుంటలో రైల్వే వ్యాగన్ వర్క్‌షాప్, హైదరాబాద్‌లో ఒ. ఎన్. జి. సి. ప్రాంతీయ కార్యాలయ ఏర్పాటుసియమై ప్రస్తావించబడింది.

మూడు ప్రాంతాలకు చెందిన ప్రణాళిక మరియు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వీరు: శ్రీ కె. అనంతరెడ్డి [తెలంగాణా] శ్రీ ఎం. ఎవుల్లాడెగ్ [రాయలసీమ], శ్రీ వేదాంతరావు [కోస్తా ఆంధ్ర].

ప్రధానితో కర్నాటక ముఖ్యమంత్రి చర్చలు

న్యూఢిల్లీ, జూలై 13: కర్నాటకలో అసమ్మతి వర్గ కార్యకలాపాలు ఏవీ లేవని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ గుండూరావు నిన్న ఇక్కడ చెప్పారు.

రాష్ట్రంలో అసమ్మతి వర్గ కార్యకలాపాలను గురించి వచ్చిన వార్త దురభిమాన ఇక్కడకు వచ్చిన శ్రీ రావు నిన్న గంటసేపు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధితో సమావేశం జరిపారు.

కర్నాటకలో అభివృద్ధి కార్యక్రమాలు పార్టీ వ్యవహారాలపై తాను ప్రధానితో చర్చించానని శ్రీ రావు విలేకరులకు చెప్పారు.

రాజకీయం కాక, స్వచ్ఛమైన సమర్థమైన పరిపాలన వుండాలని శ్రీమతి గాంధి కోరుతున్నారని కర్నాటక ప్రభుత్వం నిర్వహణ తీరు పట్ల ఆమె సంతోషం వ్యక్తపరచారని శ్రీ రావు అన్నారు.

మొన్న బెంగుళూరులో సమావేశమైన కాంగ్రెస్ [ఐ] శాసన సభ్యులు శ్రీమతి గాంధి నాయకత్వం పట్ల తమ పట్ల విశ్వాసాన్ని పునరుద్ఘాటించారని శ్రీ రావు అన్నారు.

మూడు ప్రాంతీయ సంఘాల అధ్యక్షుల విజ్ఞప్తి

డ్రైనేజి పనుల వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు: బోర్డు అధ్యక్షుని వెల్లడి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, జూలై 13 : ఏలూరు సర్కిల్‌లో జరిగినట్లుగా చెప్పబడుతున్న డ్రయినేజి పనుల అవకతవకల పై సమగ్రమైన దర్యాప్తు చేయబడుతున్నదని అధ్యక్షుడు శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు నిన్న ఇక్కడ చెల్లడించారు.

బోర్డు సమావేశం ఇక్కడ జరిగిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, ఆ సర్కిల్‌లో ఎస్. ఇ. మొదలు సెక్షన్ ఆఫీసరు వరకు అందరినీ ఎదిరి చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

ఆ సర్కిల్‌లో పనులను పరిశీలించిన తరువాత తీసుకున్న నిర్ణయం ప్రకారం ఆదే అంశం జరిగిందనీ, భవిష్యత్ నాటికి పని తీరులో కొనసాగించవలసిందిగా అధికారులకు దర్యాప్తు జరుపుతున్న అధికారులను కోరాలని నిర్ణయం తీసుకొన్నామని ఆయన చెప్పారు.

11 నెల్ల క్రితం అమలులోనికి వచ్చిన డ్రయినేజి పన్ను కాలపరిమితి 79 డిసెంబరుతో తీరి పోయిందని, ఆ పన్నును క్రమబద్ధీకరించడం కొరకు ప్రభుత్వాన్ని కోరిందని చెప్పడినూ, బకాయి కొరకాగిన పన్నుచెల్లించవలసిన విశ్వాసాన్ని శ్రీ సుబ్బరాజు వ్యక్తం చేశారు.

నూతనంగా గ్రామం నుంచి అమలులో ఉన్న నిర్వహణ పన్ను [మరాలు రెండు రూపాయలు]. కొనసాగుతుందని, దీని ద్వారా దీనిలో రు. 44 లక్షల మేరకు రాగలదని ఆయన చెప్పారు. ప్రస్తుత మున్సిపల్ కార్పొరేషన్ పథకాల విషయం ఎక్కువ నాలా నిర్మాణాలకు సుమారు ఒకటిన్నర కోటి రూపాయలు ఖర్చయిందని అన్నారు. పన్ను ద్వారా రు. 44 లక్షలు వసూలు అవుతున్నాయి. ఎంగ్ గ్రాంట్‌గా సుమారు రు. 7 లక్షలు వస్తాయని బోర్డు తాత్కాలికంగా అంచనా వేస్తోందని ఆయన తెలిపారు.

ఈ ఏడాది బడ్జెట్‌లో రు. 4.5 కోట్లు కేటాయింపు జరిగింది, అది గాక రుణాలు రు. 3.3 కోట్లు అదనంగా ప్రభుత్వం సూచించిందని, తద్వారా మొత్తం రు. 7.8 కోట్లు ఈ ఏడాది డ్రయినేజి పనులకోసం ఖర్చు పెట్టవలసి వస్తుందని ఆయన తెలియజేశారు. 100 ఎకరాల ఆయకట్టు పైన ఉండే చోట్ల, ప్రయోగాలు, అయినప్పటికీ రెవిన్యూశాఖ విభజనప్పటికీ ఫీడర్ డ్రయిన్లు పైపన్ డ్రయిన్లు, బోర్డు చేపట్ట, వాటి పరమ్మతుకు ఈఏడాది అత్యధిక ప్రాధాన్యం ఇవ్వబడుతుందని శ్రీ రాజు చెప్పారు.

ప్రత్యేక డ్రయిన్ల పథకం క్రింద పోట్టేరు దిగువ నల్లమడ పథకం జూన్ 81 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించుకున్నామని, అందుకు తగిన నిధులు మంజూరు చేయాలని శ్రీ రాజు తెలిపారు.

పన్ను పరిధిలోనికి రాని, ఎగువ పల్లపు, ఎక్కువగా డ్రయిన్ పథకాలకు రు. 1.16 కోట్లు ఖర్చయిందని, వీటిని చేపట్టవలసిందిగా సాగర్ కమీషనరుగా అధికారులను కోరుతుందని, దానికోసం రు. 30 లక్షలు లోగా ఖర్చయిందని కూడా బోర్డు అధ్యక్షులు తెలిపారు. ఈ పథకాలను కూడా తిరుగు ఖర్చుపడు పథకంలో నాటు 81 జూన్ నాటికి పూర్తి చేయాలని అధికారులను కోరామని బోర్డు అధ్యక్షుడు చెప్పారు.

డ్రయినేజి పన్ను క్రింద రు. 37 కోట్లు రావలసి ఉండగా ఇంతవరకు రు. 32 కోట్లు వసూలు అయిందని, మిగిలిన రు. 5 కోట్లు కూడా వసూలు చేయబడుతోందని చెబుతూ ఈ ఏడాది బడ్జెట్‌తో పాటు ఇంతవరకు డ్రయినేజి పనుల కోసం రు. 51 కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందని శ్రీ రాజు ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

నిర్వహణ పన్నులు చెల్లించని కొన్ని నలు గృహాలు ఉన్నాయని, అయితే బోర్డు తాత్కాలికంగా సీలింగు చేయడం లేదని ఆయన తెలిపారు.

బస్సు ప్రమాదంలో ఇద్దరి మృతి

కర్నూలు, జూలై 13: మొన్న ఇక్కడకు సమీపంలో ఆంధ్రవాడ గ్రామ సమీపంలో 100 మంది వ్యక్తులను తీసుకు వెడుతున్న రాయలసీమ పేపరుమిల్స్‌కు చెందిన ఒక బస్సు తిరగబడి ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరి 11 మంది గాయపడ్డారు.

గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు.

రు. 4.5 కోట్లతో ఇంకొల్లు సహకార నూలు మిల్లు

[స్వకీయ, విలేకరి]

ఒంగోలు, జూలై 13 : నాలుగున్నర కోట్ల రూపాయల ఖర్చుతో ప్రకాశం జిల్లాలో త్వరలో పత్తి ఉత్పత్తిదారుల సహకార నూలు మిల్లు నెలకొల్పబడుతుందని పునరావాస వ్యవహారాల కమీషనర్ శ్రీ బి. ఆర్. శాస్త్రి శుక్రవారంనాడిక్కడ తెలియజేశారు.

ఈ నూలు మిల్లు పర్చూరు సమీపంలోని ఇంకొల్లులో ఏర్పాటు చేయబడుతుందని ఆయన చెప్పారు.

మిల్లు స్థాపనకై 48 ఎకరాల ప్రభుత్వ స్థలం ఎంపిక చేయబడిందని, భూమి బదలాయింపుకు సంబంధించిన లాంఛనాలు పూర్తి అవుతున్నాయని శ్రీ శాస్త్రి వివరించారు.

భారత పరిశ్రమల ఆర్థిక సహాయసంస్థ, భారత పరిశ్రమాభివృద్ధి బ్యాంకు మొదలైన సంస్థలు దాదాపు రు. 2 కోట్లు సమకూర్చగలవని, పునరావాస పుంత్రిత్వశాఖ కూడా దాదాపు 90 లక్షలు సమకూర్చవచ్చునని ఆయన తెలిపారు.

జాతీయ సహకార శాఖ సంస్థ రాష్ట్రానికి దాదాపు కోటి రూపాయలు మంజూరు చేయవచ్చునని ఆయన చెప్పారు.

జిల్లా కలెక్టరు ఎంతో శ్రద్ధ తీసుకొని మిల్లుకు నాటా ధనంగా ఇప్పటి వరకు 10 లక్షలకు పైగా వసూలు చేసినందుకు శ్రీ శాస్త్రి అభినందించారు. మొత్తం 22.5 లక్షల రూపాయలు నాటా ధనం వసూలు చేయవలసి ఉంది.

పర్చూరు ప్రాంతం ఎం. సి. యు. 5 ప్రత్తి పంటకు ప్రసిద్ధి. ఈ ప్రాంతం పత్తి రైతులు తమ పంటను అమ్ముకోవడంలో చాలా యిబ్బంది పడుతున్నారు.

ఈ మిల్లు స్థాపించబడితే ఈ ప్రాంతం ప్రత్తి రైతుల సమస్య కొంత తీరినట్టే.

శివరామరాజుకు సన్మానం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

రాజమండ్రి, జూలై 13 : మధ్యపరగణాల జిల్లా ఉపాధ్యాయుల నియోజక వర్గం నుండి శాసన మండలికి ఎన్నికైన శ్రీ దండు శివరామరాజును అలమూరులో ప్రాథమికోపాధ్యాయులు ఈ నెల 9న సత్కరించారు.

తమకు జరిగిన సత్కారానికి శ్రీ రాజు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రాథమికోపాధ్యాయులు కూడా పోటు పన్ను నిలిపివేయడం కృషి చేస్తానని హామీ యివ్వగా. పోటు లేని ఉపాధ్యాయులని తమను సత్కరించడం తమ పెంలో గర్వకారణమన్నారు.

సభకు శ్రీ టి. నాగభూషణం అధ్యక్షత వహించారు. శ్రీ డి. సత్యనారాయణ ప్రసంగించారు.

జె. రామకృష్ణప్రసాద్ విజయవాడ లయోలా కాలేజ్ ప్రెసిడెంటుగా 80-81 సంవత్సరానికి ఏకగ్రీవముగా ఎన్నికయ్యారు.

నరసాపురం ప్రజల ఆందోళన

నరసాపురం, జూలై 13 : కేంద్ర పెట్రోలియం సహాయమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ ఇచ్చిన హామీకి భిన్నంగా ఒ. ఎన్. జి. సి. ప్రాంతీయ కార్యాలయం మద్రాసులో నెలకొల్పబడుతుందని నెలవడిన ప్రకటనపట్ల నరసాపురం పౌరులు ప్రజా ఆందోళన ప్రకటించారు.

నరసాపురం పట్టణం, కోస్తా, ప్రాంత అభివృద్ధి కమిటీ ఇక్కడ సమావేశమై ఒ. ఎన్. జి. సి. ప్రాంతీయ కార్యాలయాన్ని చమురు విస్తరణకు నిలయమైన నరసాపురంలో స్థాపించాలని కేంద్రాన్ని కోరింది.

ప్రాంతీయ కార్యాలయం ఇక్కడ స్థాపించని పక్షంలో న్యాయం కోసం ప్రజా ఉద్యమం జరుగుతుందని సమావేశం హెచ్చరించింది.

నరసాపురం ప్రాంతంలో వేల ధరలకు భూములు అధ్యమపుతాయని, అక్కడ తాత్కాలిక షెడ్డు నిర్మించి పనులు ఏర్పాటు చేయవచ్చునని సమావేశం పేర్కొన్నది.

చినగొల్లపాలెం గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు తె. జ. నెం. 28/80. తేది 12—7—1980.

క్రిష్ణా జిల్లా బందరుమిల్లి తాలూకా చినగొల్లపాలెం గ్రామ పంచాయితీ పరిధిలో ఈ దిగువ సూచించిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు తి. 21—7—1980వ తేదీ సోమవారం సాయంత్రం 3 గంటలకు చినగొల్లపాలెం గ్రామ పంచాయితీ కార్యాలయము నందు స్వీకరించబడి, అదే రోజు సాయంత్రము 3—30 గం. లకు హాజరయిన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. డిపాజిట్లు చెల్లించనివి టెండరులు స్వీకరించబడవు. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళల వేళలలో తెలిసికొనవచ్చును.

వ.నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	టెండరు ధరావత్తు
		రూ.	రూ.
1.	చినగొల్లపాలెం నల్లగంగులవారి రేవులో ప్రయాణికుల విశ్రాంతి కాల నిర్మాణము చేయుట.	10000	500
2.	కాళీపట్నం రేవులో ప్రయాణికుల విశ్రాంతి కాల నిర్మాణం చేయుట.	10000	500
3.	ఏటిమొండి రేవులో ప్రయాణికుల విశ్రాంతికాల నిర్మాణము చేయుట.	10000	500
4.	ఉప్పులేరునుండి కె. వి. రాఘవరావు గారి ఇంటి వరకు, మట్టి రోడ్డు నిర్మాణము చేయుట.	10000	500
5.	చినగొల్లపాలెం సంత మార్కెట్టు నుండి డి. క్రిష్ణమూర్తి ఇంటి వరకు మట్టి రోడ్డు నిర్మాణము.	9000	450
6.	శ్రీ రామా రైస్ మిల్లు వద్ద నుండి— పంచాయితీ ఆఫీసు వరకూ మట్టి రోడ్డు చేయుట.	8100	405
7.	పులపర్తివారి జివ్వి చెట్టు వద్ద నుండి సి. డబ్ల్యు. డి. క్వార్టర్సు వరకు మట్టి రోడ్డు నిర్మాణం చేయుట.	7100	305
8.	సినిమాహాలు వద్ద నుండి— సత్రము వరకు మట్టి రోడ్డు నిర్మాణం చేయుట.	5800	290
9.	ఏటిమొండి రేవు— నుండి చౌడు. పూడ్చి మట్టి రోడ్డు చేయుట.	5000	250
10.	రేవు శ్రీ రామమూర్తి యింటి వద్ద నుండి ఎలిమెంటరీ స్కూలు వరకు మట్టి రోడ్డు నిర్మాణము.	5000	250
11.	రామాలయం నుండి బొర్రా బైరాగి ఇంటి వరకు మట్టి రోడ్డు నిర్మాణము.	2,500	125

(సం) యాళ బలరామమూర్తి
సర్పంచ్

ది రాయచోటి రూరల్ ఎలక్ట్రిక్ పవర్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్.
రాయచోటి, కడప జిల్లా
(గ్రామీణ విద్యుదీకరణ సంస్థ న్యూఢిల్లీ వారిచే ప్రతిపాదించబడినది)

స్వల్ప వ్యవధి టెండరు నోటీసు

టెండరు నిబంధనల ప్రకారం క్రింద తెలిపిన వీటికి సీలువేసిన టెండర్లు సప్లయి చేయుటకై రాయచోటి రూరల్ ఎలక్ట్రిక్ పవర్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, రాయచోటి వారిచే ధృవీకరించబడిన సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

Sl No	Description of the material	Qty	Approximate Value	Delivery Period	Last Date and time for receiving the Tender
1.	A. C. Single Phase whole current energy meters to register the energy at the rated voltage of 2.0 v provided with non reversable mechanism and conforming to the lateest I.S./22 Parts I, II, and III and REC Specification 5/1974 with the rating of 5 Amps.	200 Nos	1,60,000	500 per month for the first 2 months and the balance in the 3rd month	23-7-1980
2.	A.C, three phase 4 wire whole current energy meters to register of 3×400 V, provided with non-reversible mechanism and internal shorting of links according to the latest I.S 722 Part I, II & III and REC Specification No. 5/1974 with the rating of 10 Amps.	1000 Nos.	2,50,000	500 per month for the 1st & 2nd months	23-7-1980
3.	-do- but the capacity is 50 Amps.	100 Nos.	3,000 Nos.	within one month	23-7-1980

పై పట్టికలో పేర్కొనబడిన నిబంధనలకు లోబడి టెండరు షెడ్యూళ్లను మేనేజింగ్ డైరెక్టర్ వారి కార్యాలయం, ఆర్.ఆర్.ఎల్.సి.ఎస్. లిమిటెడ్, రాయచోటి వద్ద కార్యాలయ పనివేళలలో, లేక్కరూపం రు. 10

నష్టంలో ప్రథమస్థానం

న్యూఢిల్లీ, జూలై 13: 1976—77 నుంచి వరుసగా మూడు సంవత్సరాలపాటు నష్టాలు సంభవించిన 13 ప్రభుత్వరంగం సంస్థలలో 1978—79లో 15.24 కోట్ల రూపాయల నష్టానికి గురి అయిన భారత ఎరువుల సంస్థ అగ్రగామిగా ఉన్నది.

ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ మనుభాయ్‌బరోత్ నిన్న లోక్‌సభలో పై 13 సంస్థల నష్టాల వివరాలను తెలియచేశారు. నిర్వహణలోను, యాజమాన్యంలోను సామర్థ్యం లేనందుకు ఉండడం ఈ నష్టాలకు ఒక కారణమని పేర్కొన్నారు. ఈ సంస్థలలో ఏడుసంస్థలు 1978—79లో కొంతమేరకు మెరుగుదలను సాధించాయి. అంటే నష్టం అంతకు క్రితం సంవత్సరంకన్నా తక్కువ వచ్చింది.

1978—79లో కేంద్ర జల, రవాణా సంస్థ 5.7 కోట్ల రూపాయలు, ఎరువుల, రసాయనాలు—ట్రావెన్‌కూర్ సంస్థలు 5.54 కోట్ల రూపాయలు, భారత్ అల్యూమినియం సంస్థకు 5.51 కోట్ల రూపాయలు నష్టం వచ్చాయి.

శ్రద్ధాంజలి

తోట దుర్గానాగేశ్వరరావు

ఆంధ్రయన్, హిందు కాలేజి, మచిలీపట్నం.

జననం: 11.8.53. మరణం: 7 9 80

మమ్మల్నిదుఃఖసాగరంలోనికి నెట్టివేసి మీకుటుంబ శాంతి చేకూర్చమని భగవంతుని ప్రార్థిస్తున్న

కుటుంబ సభ్యులు మరియు

తోట దుర్గానాగేశ్వరరావు ఫ్రండ్స్

ఆటో యేషన్, మచిలీపట్నం.

జులై 17న జనరల్ బీమా ఉద్యోగుల సమ్మె

బొంబాయి, జూలై 13: జనరల్ ఇన్సూరెన్సు ఉద్యోగులు తమ కోర్కెలను సాధించేందుకు జులై 17న దేశమంతా సమ్మె చేస్తారు.

జనరల్ ఇన్సూరెన్సు ఉద్యోగుల జాతీయ మహా సమ్మెను నిర్వహించిన సమ్మేళనంలో నిన్న ఈ నిర్ణయం చేయబడింది.

ప్రావిడెంట్ ఫండ్ విషయంలో తగ్గింపు, సిక్‌లీవ్ విస్తాటు, సవరించబడిన సర్వీసు నిబంధనలపై వస్తున్నదం మున్నగు సమస్యలు వారి ఉద్యమంలో ఉన్నాయి.

తమ కోర్కెలకు అంగీకరించని పక్షంలో ఉద్యోగులు నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని కూడా సమ్మేళనం సూచించింది. కోర్కెలకు మద్దతుగా వివిధ కార్మిక సంఘాల నాయకులు కూడా సమ్మేళనంలో పాల్గొన్నారు.

Employ yourself

అను పుస్తకము ఉచితం!

నిరుద్యోగులకు, స్వల్పసంపాదనపరులకు మిక్కిలి ఉపయోగపడును.

నేడే 25 పైసా స్టాంపులు, ఈదిగువ ఎడ్రసుకు పంపండి!

Andhra Pradesh Saving & Finance

P.B.No47. RAJAHMUNDRY.-533101.

అస్సాంలో అత్యాచారాలు: విద్యార్థి సంఘం వివరణ

గౌహతి, జూలై 13: సంప్రదింపుల ద్వారా అస్సాంలో విదేశీయుల సమస్య పరిష్కరించుటకు చొరవ తీసుకొనవలసిందని అఖిల అస్సాం విద్యార్థి సంఘం [ఎ.ఎ.ఎస్.యు.], ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

10 నెలలుగా సాగుతున్న ఉద్యమం అంతం అవటానికి వీలుగా, అన్ని అణచివేత చర్యలను ఉపసంహరించుట ద్వారా, సంప్రతింపులలో అంగీకృతమైన పరిష్కార సాధనకు ప్రభుత్వం చర్యలు తీసుకొనాలని, పై సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ ప్రఫుల్ల మహంతా, శ్రీ భృగు, పి.హెచ్. పేట రాత్రి ఇక్కడ ఒక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మైనారిటీలపై అత్యాచారాలు చేస్తున్నట్లు నిరాధార ఆరోపణలు చేసి, శాంతియుత ఉద్యమానికి అన్యాయంగా కళంకం లపాదించవద్దని ప్రభుత్వానికి యీ సంఘం నాయకులు విజ్ఞప్తి చేస్తూ, యథార్థానికి న్యాయమైన కోర్కెలు పొందే అస్సాం ప్రజలే, పరిపాలనా నిర్వహణవ్యవస్థ సహకారాలతో అత్యాచారాలకు గురి చేయబడుతున్నారని, వారోపించారు.

వాజ్‌పేయీ చర్చలు

భారతీయ జనతా పార్టీ [బి.జె.పి.] ప్రతినిధి వర్గం ఒకటి ఆ పార్టీ అధ్యక్షులు శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పేయీ, నాయకత్వం వహించగా, నేడు రాత్రి ఇక్కడ ఎ.ఎ.ఎస్. యు. నాయకులు చర్చలు జరిపారు.

విదేశీయులకు వ్యతిరేకంగా సాగే ప్రస్తుత ఉద్యమం వలన ఏర్పడిన పరిస్థితి సరిదిద్దుట, ఢిల్లీ, నుంచి నేడు, బి. జె. పి. ప్రతినిధి వర్గం ఇక్కడకు వచ్చింది.

పోలీస్ స్టేషన్‌లో నిందితుని ఆత్మహత్య

షిమోగా, జూలై 13: దొంగతనం కేసులో అరెస్టయిన వ్యక్తి సాగర్ పోలీసు స్టేషన్‌లో ఉరిపోసుకొని చచ్చిపోయాడు. రజా అనే వ్యక్తిని దొంగతనం నేరంపై అరెస్టుచేసి పోలీసు స్టేషన్‌లో నిర్బంధంలో వుంచగా ఈ సంఘటన జరిగింది.

పోలీసు ఉన్నతాధికారులు అక్కడకు వెళ్లారు.

భారతీకు బంగ్లాదేశ్ ఇంధన వాయువు

ఢాకా, జూలై 13: భారతదేశ ఇంధన వాయువు పరిశోధన చేసే ఓఎన్‌జిసి సంస్థ లింబుకు బదలుతున్నదని బంగ్లాదేశ్ పెట్రోలియం శాఖ మంత్రి అబ్దుల్ సత్తార్ సోమవారం పత్రికల వారితో చెప్పారు.

నేపాల్ కూడా బంగ్లాదేశ్ నుంచి ఇంధన వాయువు కొనుగోలు చేసుకోవాలని అడిగి చూచ్చుతున్నదని, ఈ విషయంలో కూడా సంప్రదింపులు జరుగుతున్నదని అబ్దుల్ తెలిపారు.

12 బస్సుల ఇంధన వాడుకు కోసం అస్సాం నుంచి, నాలుగుబస్సుల ఆపరేటరు దగ్గర్లు వెళ్లడైందు, సుమారు 60 టన్నుల ఈ లవ్వేషణ కొనసాగుతోందని బంగ్లాదేశ్ మంత్రి పేర్కొన్నారు.

న్యూఢిల్లీ, జూలై 13: కేంద్ర రేడియో సమాచార మంత్రి శ్రీ వసంతసాథే, కర్ణాటకలో అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో పాల్గొని చెకోస్లావాకియా నుంచి నిన్న ఇక్కడకు తిరిగి వచ్చారు.

త్రిపురాలో ఉగ్రవాదులకోసం గాలింపు

అగర్తలా, జూలై 13: త్రిపురాలోని పర్వత ప్రాంతాలలో ఉగ్రవాదుల పట్టి చేయడానికి గాలింపు సాగుతున్నది.

అమరాపురా సబ్ డివిజనులో కోపిక మురా కొండ ప్రాంతంలో గాలింపు సాగించినపుడు సర్వగురు ఉగ్రవాదులను చుట్టుముట్టి పట్టుకున్నారు. వారిద్దరు నాలుగు నాటు తుపాకులు ఉన్నాయి.

పోలీసులు, కేంద్ర రిజర్వు పోలీసు బలగం కలసి సాగిస్తున్న ఈ గాలింపు కార్యక్రమంలో ఇంతవరకు 216 మందిని బారాహార పర్వత ప్రాంతంలో పట్టుకున్నారు. నాలుగు తుపాకులు, పరికరాలు, ఆయుధాలు పట్టుకున్నారు.

మరొక ప్రాంతంలో ఇంకా ఉగ్రవాదులు దాగుకొనే వున్నట్టు తెలుస్తున్నది.

లక్ష్మీనగర్‌వద్ద బాంబుపేలిన సంఘటన సంభవించినట్టు పోలీసులు చెప్పారు.

ఆఫ్ఘనిస్తాన్‌లో రష్యా సేన కొనసాగింపు: కర్మాల్

సోఫియా, జూలై 13: ఆఫ్ఘనిస్తాన్ స్వాతంత్ర్యానికి, సార్వభౌమత్వానికి ప్రమాదం ఉత్పన్నమవుతున్నదని, అందుకే సోవియట్ దళాలు పుంటాయని ఆఫ్ఘన్ అధ్యక్షుడు బ్రబ్రక్ కర్మాల్ ఫ్రెంచి కమ్యూనిస్టు దిన పత్రిక 'లా హ్యూమనైట్' విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

తమ దేశ అంతరంగిక వ్యవహారాలలో విదేశీ జోక్యం, కవ్వింపు చర్యలు కొనసాగుతుంటం స్వాతంత్ర్యానికి ప్రమాదం తొలగిస్తుంటే కాలం సోవియట్ దళాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

ఆఫ్ఘన్ సంక్షోభం వల్ల తలెత్తిన అన్ని రాజకీయ సమస్యలకు శాంతియుత పరిష్కారం జరగాలని తాము కోరుతున్నామని సయోధ్య నిధానపే తప్ప విధానమని ఈ విధానాన్నే కొనసాగిస్తామని కర్మాల్ వివరించారు.

ఆఫ్ఘన్ విప్లవం శత్రువులపై అనేక పోరాటాలలో విజయం సాధించినదనీ తమ పోరాటంలో సోషలిస్టు దేశాల సహాయాన్ని భారత్, సిరియా, అల్జీరియా, బ్రజిల్, నలో ఇద్దరు గాయపడ్డారు. ఒకనికి తీవ్ర గాయాలయాయి.

ఒక ఇంటిలో చేరిబాంబులను తయారు చేస్తున్న సందర్భంలో అది ప్రేలి ప్రమాదం సంభవించినట్టు పోలీసులు చెప్పారు.

విజయవాడ మేడ సారథి మల్టీప్లెక్స్ 186

ఎన్టీ రామారావు, మురళీమోహన్ ఫిల్మ్స్ ఎంటర్‌ప్రైజెస్ రజతోత్సవ

ఏడంతస్తుల మేడ

నిర్మాత: వై. అరుణ్‌కుమార్ ప్రొడక్షన్

BE INDIAN
BUY INDIAN
BUY NBC

పరియూరి సిల్క్ డిస్ట్రిబ్యూటర్స్: ఫోన్: 75263

ఈశ్వర్ ఏజన్సీస్

కాన్వెంట్ స్ట్రీట్, విజయవాడ-520001

ఏవిఎమ్ ప్రొడక్షన్స్

పున్నమినాగు

అక్కినేని నాగేశ్వరరావు, రజనీకాంత్, చక్రవర్తి, చంద్రమోహన్, పాటలు: వేటూరి

విడుదల త్వరలో

AVM PRODUCTIONS

నిర్మాతలు: ఎమ్. కుమరన్, ఎమ్. శరవణన్, ఎమ్. బాలసుబ్రహ్మణ్యన్

'కరుణామయుడి' కరుణాకటాక్షాలు అందుకున్న మంచివాడి కథ'

భగవంతుని పరీక్షలో తాత్కాలికంగా భక్తులకే శిక్ష! శాశ్వతంగా వారికదే రక్ష!!

కరుణామయుడు విజయసుందర్ సమర్పించు రామచిత్ర

రాజాధిరాజు

తారకరామ

మనిషి లోకాన్ని విపరీతంగా ఆవరించిన మంచి కథా చిత్రం!

దేవతలుంటే ప్రియురాలుగా వచ్చిన కథానాయకుడు ఎవరు? చూడండి!

సుందర్ లాల్ నహాటా సమర్పించు

చేసిన బాసలు

శ్రీకాంత్ రవీంద్ర

గౌరవనీయులు, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం.జి.రామచంద్రన్ గారిచే

నేడే చిత్రీకరణ ప్రారంభం!

ముఖ్యఅతిథులు: గౌ॥ శ్రీ ఆర్.యం.వీరప్పన్ (తమిళనాడు సమాచారశాఖామాత్యులు) శ్రీ ఎన్.సి సిప్పీ (నిర్మాత-బొంబాయి) శ్రీ జి.కామరాజ్-పూర్ణ పిక్చర్స్

క్లాప్

జూబిలీ డైరెక్టర్

శ్రీ హృషీకేష్ ముఖర్జీ

ఉదయం ప్రొడక్షన్స్

స్వప్నం

కలర్ (జెమిని)

నిర్మాతలు: మణియన్, విద్వాన్ లక్ష్మణన్

దర్శకత్వం: దుర్గా నాగేశ్వరరావు

క్లాప్

స్టార్ డైరెక్టర్

శ్రీ దాసరి నారాయణరావు

మణియన్ ఫిల్మ్స్

సీతాలు

కలర్ (జెమిని)

నిర్మాతలు: మణియన్, విద్వాన్ లక్ష్మణన్

దర్శకత్వం: దుర్గా నాగేశ్వరరావు

DWARAKA

ఆంధ్ర: పూర్ణా రిలీజ్